18వ వసంతంలోకి

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

## అనంతపురం | శ్రీ సత్యసాయి

గురువారం | 17 అక్టోబర్ 2024 | పేజీలు 12

### దొడగట్ట అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు

# చేరినా పట్టించుకోరా?



**ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారు? అంటూ గ్రామస్తుల ఆందోళన..**

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని దొడగట్ట అంగన్వాడి కేంద్రం పూర్తిగా పాక్షికంగా దెబ్బతిని శిథిల వ్యవస్థకు చేరింది. వివరాల్లోకి వెళితే హీరేహాళ్ మండలంలోని దొడగట్ట అంగన్వాడి కేంద్రం గత కొన్ని నెలలుగా పాక్షికంగా పెచ్చులూడి, ప్రమాదం జరిగే ఆస్కారం ఉంది. అయినప్పటికీ పలుమార్లు సంబంధిత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన ఏ చొరవ చూపలేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో ఉండేదే ఒక అంగన్వాడి కేంద్రము, ఎస్సీ కాలానికి సంబంధించిన అంగన్వాడి కేంద్రం లేదు. అయితే ఆ పిల్లలు ఒక కిలోమీటర్ మేర రావాల్సి ఉంది. ఈ నేపథ్యంలో గ్రామంలో దాదాపు రెండు వేల జనాభా గల ఉన్నప్పటికీ

మిగతా 3లో

### వడియం పేటలో రెచ్చిపోతున్న భూ వ్యాపారులు

# వేసేయ్.. అమ్మేయ్!



- నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ల మాటున ప్లాట్లు విక్రయాలు
- మౌనంగానే చేయూతనందిస్తున్న పంచాయతీ సర్పంచ్, కార్యదర్శి
- ఉన్నతంగా ఫిర్యాదుకు స్థానిక ప్రజానీకం సన్నద్ధం

**ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి**

అనంతపురం, మేజర్ న్యూస్ :

**వేసేయ్ అమ్మేయ్, ఆ వివరాలు ఒకసారి పరిశీలిస్తే ..**

అనంతపురం రూరల్ పరిధిలోని వడియం పేట పంచాయితీ పరిధిలో సర్వే నెంబర్ 274/1ఎ, 1ఎ2 లో 7 7 ఎకరాలు, 273,274 (1,2)లో 4.50 ఎకరాల్లో యథేచ్ఛగా అనధికారిక వెంచర్ ఏర్పాటు చేశారు. ఈ వెంచర్ కు అటు పంచాయతీ నుండి కానీ ఇటు అహుడా నుండి కానీ ఎలాంటి అనుమతులు లేవు. ఆ వెంచర్లో వదలాల్సింన ఓపెన్ స్థలాన్ని కూడా యథేచ్ఛగా ప్లాట్లు వేసి విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్నా సంబంధిత పంచాయతీ కార్యదర్శి కానీ, ఆ గ్రామ సర్పంచ్ గాని ఆ వెంచర్లో ప్లాట్లు క్రయ విక్రయా లను అడ్డుకోకపోవడం పలు అనుమానాలకు తావిచ్చేలా ఉంది. ఇదే విష యంపై జిల్లా ఉన్నత స్థాయి అధికారులకు ఈ అనధి కారిక వెంచర్ విషయంపై కలిసి చర్యలు తీసుకోవాల్సిందిగా స్థానిక ప్రజలు కోరేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిసింది. మరింత సమాచారంతో మీ "మేజర్ న్యూస్" పాఠకుల ముందుకు.

కళ్ల ముందరే తప్పు జరుగుతోంది. అన్నీ చూస్తూ ప్రశ్నించి చర్యలు తీసుకోవాల్సిన స్థానిక అధికారులు మౌనంగానే వక్రమార్కులకు చేయూతనందిస్తున్నారు. ఫలితం ప్రభుత్వానికి రూ.కోట్లలో సమకూరాల్సిన ఆదాయం పక్క దారి పడుతోంది. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేని కారణంగా అనంతపురం రూరల్ పరిధిలోని వడియం పేట ప్రాంతంలో విచ్చల విడిగా అనధికార వెంచర్లు ఏర్పాటవుతున్నాయి. స్వలాభమే లక్ష్యంగా ఆ ప్రాంతంలో భూ వ్యాపారులు నిబంధనలకు విరుద్ధంగా వెంచర్ల మాటున ప్లాట్లు క్రయ, విక్రయాలు జరుపుతున్నారు. అయితే అన్నీ చూస్తున్న స్థానిక ప్రజానీకం ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసేందుకు సన్నద్ధమవుతున్నారని తెలిసింది.



### నడిమివంక, మరువవంకల్లో

# పూడికతీత పనులు వేగవంతం చేయాలి

- ఎక్కడా నీరు నిలవకుండా పనులు చేపట్టాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి

అనంతపురం మేజర్ న్యూస్ : భారీ వర్షాల దృష్ట్యా నగరంలోని నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులు వేగవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఆదేశించారు.బుధవారం భారీ వర్షాల దృష్ట్యా అనంతపురం నగరంలోని మొదటి రోడ్ లోని శ్రీ పొట్టి శ్రీరాములు నగర పాలకోన్నత పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న పునరావాస కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం నగరంలోని ఆరవ రోడ్ పరిధిలోని కైలాసం రోడ్ ఉన్న నడిమి వంకలో, సోమనాథ్ నగర్, తపోవనం బైపాస్, యువజన కాలనీ, కొవ్వూరు నగర్ బైపాస్ లో నడిమి వంక, డా.బిఆర్ అంబేద్కర్ ఫ్లైఓవర్ పక్కన ఉన్న డ్రైనేజీలో పూడికతీత పనులను

మిగతా 2లో

### 19న జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ రాక

**కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి వెల్లడి**



అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వెంకట నరసింహులు ఈనెల 19వ తేదీన జిల్లాకు రానున్నట్లు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు వై మధుసూదన్ రెడ్డి వెల్లడించారు. జిల్లా ఇన్చార్జిగా కేంద్ర కాంగ్రెస్ పార్టీ నిర్ణయించిన నేపథ్యంలో తొలి సారిగా ఆయన జిల్లాకు రానున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఉదయం 11 గంటలకు ప్రత్యేకంగా పార్టీ నాయకులు శ్రేణులతో ప్రత్యేకంగా సమావేశం నిర్వహిస్తారన్నారు. కాంగ్రెస్ పార్టీ జిల్లా అనుబంధ సంఘాల నాయకులు సమావేశానికి తప్పనిసరిగా హాజర అవ్వాలని ఆయన తెలియజేశారు. పార్టీ కార్యకలాపాలపై ఆయన సమీక్ష చేస్తారని తెలియజేశారు.

# జోరుగా వడ్డీ దందా..!

**పేదల రక్తంతో వ్యాపారం**




**ఫైనాన్స్.. ఈ పేరు వింటేనే మండల వ్యాప్తంగా ప్రజలు బెంబేలెత్తుతున్నారు. ప్రజల అవసరాన్ని ఆసరాగా చేసుకుంటున్న కొందరు అధిక వడ్డీకి అప్పు ఇస్తూ.. ఆస్తులు తాకట్టు పెట్టుకుంటున్నారు. ఆ అప్పు చెల్లించలేని పక్షంలో తాకట్టు పెట్టిన ఆస్తులను జప్తు చేసుకుంటున్నారు.**

- మితిమీరుతున్న వడ్డీ వ్యాపారుల ఆగడాలు
- అధిక వడ్డీలకు అప్పులు.. కట్టలేకపోతే వేధింపులు

బుక్కరాయసముద్రం, మేజర్ న్యూస్ :

మండల వ్యాప్తంగా ప్రైవేట్, డైలీ ఫైనాన్స్,వీక్లీ ,నెలవారి వడ్డీ రరూ.5 నుంచి రూ.10 దాకా వసూలు చేస్తూ మాఫియాగా మారాయి. పేద, మధ్యతరగతి కుటుంబాలను పిప్పి చేస్తున్నాయి. ఫైనాన్స్ సంస్థలకు అనుమతి అటుంచితే.. అదుపులేని వడ్డీతో అక్రమ వ్యాపారం సాగిస్తున్నారు. వీరి బారిన పడుతున్న పేదలు ఇళ్లు, భూములు గుల్ల చేసుకుంటున్నారు. అక్రమ వ్యాపారాన్ని నియంత్రించాల్సిన అధికారులు పట్టించుకోకపోవడం పట్ల అనుమానాలకు తావిస్తోంది. సామాన్యుల అవసరాలు వారికి అవకాశాలుగా మారుతున్నాయి. ఎదుటివారి ఆర్థిక ఇబ్బందే వ్యాపారంగా

మిగతా 4లో

### వర్షాలకు ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా

# అప్రమత్తంగా ఉండాలి

**- జిల్లా ఎస్పీ వి.రత్న**



పుట్టపర్తి క్రైమ్, మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా ఎస్పీ వి.రత్న ప్రస్తుతం కురుస్తున్న వర్షాలకు జిల్లాలోనే ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఈ వర్షాల కారణంగా పాతబడిన నివాసాల్లో ఉండే వారు జాగ్రత్తలు తీసుకొని సురక్షమైన ప్రాంతంలో ఉండాలని,లోతట్టు చెరువులు వంకల సమీప ప్రాంతాల్లో ఉన్న ప్రజలను అప్రమత్తం చేస్తూ అన్ని శాఖల అధికారులతో సమన్వయం చేసుకొని తగు చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. సత్యసాయి జిల్లాలో కూడా భారీ వర్షాలు, పిడుగులు పడే అవకాశం ఉన్నందున, మీ మీ పరిధిలో ఏవైనా చెరువులు, కాలువలు, వంకలు, ఖాజ్ వేలు మొదలైనవి వర్షాల వలన దెబ్బతినే ప్రమాదం ఉన్నది. కావున పోలీస్ అధికారులు సిబ్బంది, అందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అలర్ట్ గా ఉండి ముందస్తు సమాచారం సేకరించి ఎటువంటి ప్రాణ నష్టం, ఆస్తి నష్టం జరగకుండా అన్ని విధాల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు.




## ఘనంగా ప్రపంచ అనస్తీషియా దినోత్సవం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ అనస్తీసియా దినోత్సవాన్ని పురస్కరించుకొని అనస్తీసియా గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ మెడికల్ కళాశాల విద్యార్థులతో కలిసి నగరంలో అనస్తీసియా పై అవగాహన ర్యాలీని నిర్వహించారు. అనస్తిష్య ద్వారా జరిగే అంశాల గురించి ప్రధానంగా చర్చిస్తూ ర్యాలీ కొనసాగింది. అనంతరం పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో పోలీసులకు వనస్థీశ్యాపై ప్రత్యేకంగా శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సూపరింటెడెంట్ డాక్టర్ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ఎన్డీఏ ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు మహర్దశ

**- బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వంలో గ్రామ పంచాయతీలకు మహర్దశ పట్టనున్నట్లు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు బంగారు మల్లారెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. మల్లారెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం పంచాయతీలను గాలికి వదిలేసి వాటి అభివృద్ధిని ఏనాడు పట్టించుకోలేదని అన్నారు. కేంద్రంలో రాష్ట్రంలో ఉన్న డబల్ ఇంజన్ సర్కార్ ర్లో 15వ ఆర్థిక సంఘం సిఫారసు మేరకు కేంద్ర పంచాయతీరాజ్ శాఖ నుండి ఆంధ్రప్రదేశ్ గ్రామీణ స్థానిక సంస్థలకు 988.77 కోట్ల రూపాయలు విడుదల చేయడం జరిగింది అన్నారు. ఈ నెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు సాగే పల్లె పండుగ పేరుతో గ్రామీణ పంచాయతీలలో ఉన్న అభివృద్ధి పనులకు ఈ నిధులతో శంకుస్థాపన చేస్తారని అన్నారు. రాష్ట్రంలో 3000 వేల కిలోమీటర్ల సిమెంట్ రోడ్లు నిర్మాణం 500 కిలోమీటర్ల మేర బీటీ రోడ్డు నిర్మాణం రాష్ట్రంలో ఎనిమిది లక్షల కుటుంబాలకు వందరోజుల పని, 25వేల గోకులాలు, పదివేల ఎకరాల్లో నీటి సంరక్షణ ట్రెంచులు, నిర్మిస్తారని తెలిపారు. గ్రామ రాజ్యంతోనే రామరాజ్యం నిర్మాణం అవుతుందని చెప్పిన గాంధీ ఆశయాలకు అనుగుణంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ పనిచేస్తున్నారని తెలిపారు.

## కేంద్ర ప్రభుత్వ కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్ర సదస్సు పోస్టర్ ఆవిష్కరణ

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలో బుధవారం సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ పార్టీ కార్యాలయంలో భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) రాష్ట్ర సదస్సుకు సంబంధించిన వాల్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగినది. కేంద్రంలో మూడవసారి అధికారం చేపట్టిన బిజెపి ప్రభుత్వం తన కార్మిక వ్యతిరేక విధానాలను అమలు పరచడం అందులో భాగంగా నాలుగు లేబర్ కోడ్ల ను తీసుకొని వచ్చి అమలు పరచడానికి తీవ్రంగా ప్రయత్నిస్తున్నది. న్యాయ చట్టాల పేరు మార్పు మాటున ప్రజా వ్యతిరేక క్రిమినల్ చట్టాలకు రూపకల్పన చేసింది. మరోపక్క రెగ్యులర్ ఉద్యోగుల స్థానంలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ స్కీం రంగాల కార్మికులను నియమించుచున్నది. ముఖ్యంగా ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరిస్తున్నది. ఈ చర్యలను వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ప్రచార ఆందోళనకు ఐఎఫ్టియు జాతీయ కమిటీ పిలుపునిచ్చింది. ఇందులో భాగంగా ఈ నెల 18న విజయవాడలో మాకినేని బసవ పున్నయ్య విజ్ఞాన కేంద్రంలో ఐఎఫ్టియు కార్మిక సంఘం ఆధ్వర్యంలో రాష్ట్ర సదస్సు ను నిర్వహించడం జరుగుతున్నది. ఈ సదస్సుకు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరుతున్నాము. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఇఫ్ట్ )అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బి, సురేష్, ఐఎఫ్టియు పట్టణ అధ్యక్షులు హనుమంతు, రఘునాథరెడ్డి, జిలాన్, సభ్యులు భాష, నారాయణ, విశ్వనాథ్, రామ్ దాస్, గోపి మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.




నడిమివంక, మరువవంకల్లో

# పూడికతీత పనులు వేగవంతం చేయాలి

▸▸ మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారీ వర్షాలు నేపథ్యంలో అవసరమైన చోట పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఆయా కేంద్రాల్లో ఏర్పాట్లను వెంటనే చేపట్టాలని ఆదేశించారు. నడిమి వంక, మరువ వంకల్లో, డ్రైనేజీలలో పూడికతీత పనులను వేగంగా చేపట్టాలని, ఎక్కడ కూడా నీరు నిలబడకుండా ఉండేలా చూడాలన్నారు. అధికారులు ప్రత్యేక దృష్టి సారించి శ్రద్ధగా పనిచేయాలని, నగరాన్ని శుభ్రంగా తీర్చిదిద్దాలన్నారు. ప్లాస్టిక్ ని నిషేధించడం, వేస్ట్ సెగ్రిగేషన్, వేస్ట్ డిస్పోజల్ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా చోట్ల ప్రజలతో మాట్లాడారు. వారి సమస్యలు తెలుసుకున్నారు. ఆరవ రోడ్ పరిధిలోని కైలాసం రోడ్ ఉన్న నడిమి వంకలో తాగునీటి పైప్లైన్ మార్చాలని, విద్యుత్



వైర్లు కిందికి వచ్చాయని, వాటిని తొలగించాలని ప్రజలు కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పైప్ లైన్ మార్పునకు చర్యలు తీసుకుంటామన్నారు. విద్యుత్ వైర్లు కిందకి ఉన్నాయని వాటిని మార్చాలని ఆర్డీఓని ఆదేశించారు. ప్రజలందరూ కాలువలో వాటర్ బాటిల్స్, ప్లాస్టిక్ కవర్స్ వేయరాదన్నారు. రాబోవు రోజుల్లో ప్లాస్టిక్ ఎక్కడ వాడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ కమిషనర్ నాగరాజు, ఆర్డీవో వసంత బాబు, తహసిల్దార్ హరికుమార్, నగరపాలక సంస్థ ఎస్ఈ భాస్కరరావు, ఈఈలు షాకీర్ హుస్సేన్, రాధాకృష్ణ, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మూర్తి, ఏఈలు, తదితరులు పాల్గొన్నారు.

## అన్న క్యాంటీన్‌ను ప్రారంభించిన గుంతకల్లు ఎమ్మెల్యే

**ఘనంగా ఎమ్మెల్యే గుమ్మనూరు పుట్టినరోజు వేడుకలు**

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** గుంతకల్లు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సమీపంలో నూతన అన్న క్యాంటీన్ ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, టిడిపి జిల్లా అధ్యక్షుడు వెంకట శివుడు యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ముందుగా అన్న క్యాంటీన్ లో ప్రత్యేక పూజలు చేసి ఉచిత భోజన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గుంతకల్లు ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అన్న క్యాంటీన్ ప్రారంభోత్సవంతో గుంతకల్ కు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలకు వెసులుబాటుగా ఉంటుందని వారి సందర్భంగా తెలియజేశారు. పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్థానిక మార్కెట్ యార్డులో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గుంతకల్లు, గుత్తి, పామిడి మండలాలకు చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కూటమి నాయకులు పాల్గొన్నారు.

**శ్రీ నెట్టికంటుని సన్నిధిలో ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం :** గుంతకల్లు మండలం కసాపురం గ్రామంలో వెలసిన శ్రీ ఆంజనేయ స్వామి వారిని



గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం దర్శించుకున్నారు. ఎమ్మెల్యేను ఆలయ ఈఓ కె వాణి, ధర్మకర్తల మండలి చైర్మన్ కె.సుగుణమ్మ, వేద పండితులు, అర్చకులు, ఆలయ అధికారులు స్వాగతం పలికారు. అనంతరం స్వామి వారి శేష వస్త్రం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

**ఘనంగా ఎమ్మెల్యే పుట్టినరోజు వేడుకలు :** గుంతకల్లు నియోజకవర్గ శాసనసభ్యులు గుమ్మానూర్ జయరాం వారి పుట్టినరోజు సందర్భంగా మునిసిపల్ కార్యాలయం నందు మునిసిపల్ సిబ్బంది ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ భవాని, మున్సిపల్ కమిషనర్ నయీమ్ అహ్మద్, ఎంసీసీ కృష్ణ రెడ్డి, కౌన్సిల్, మున్సిపల్, మరియు మెప్మ సిబ్బంది, పాల్గొన్నారు.





## ఆపన్న హస్తంకోసం ఎదురు చూపు

**రొద్దం, మేజర్ న్యూస్ :** రొద్దం మండలం రెడ్డిపల్లి గ్రామం దళిత వాడకు చెందిన హరిజన నరసింహులు. దుగ్గెమ్మ వీరిద్దరూ దంపతులు వీరికి ఇద్దరు పిల్లలు (1)అనన్య. (2)నందిష్ సంతానం. ఈ కుటుంబం కూలీ నాలితో జీవనం. ఉన్న ఫ లము గా దుగ్గెమ్మకు క్యాన్సర్ వచ్చి మంచాన పడితే భర్త అయినా నరసింహులు అప్పులు చేసి భార్య ను బ్రతికించడం కోసం బెంగుళూరు ఆసుపత్రి లో మెరుగైన వైద్యం అందించినా ప్రయోజనం లేకపోతే వైద్యం కోసం డబ్బులు లేకపోతే తన భార్య ను కర్ణాటక ప్రాంతం పావగడ తాలూకా నాన్నగానిపల్లి కి వేసుకొని వచ్చి అమ్మ వారి ఇంటిలో వదిలి పెట్టి. స్వగ్రామం అయినా రెడ్డిపల్లి కి వచ్చి డబ్బుల కోసం నా నా తిప్పలు పడిన డబ్బులు దొరకలేదు. భార్య ఆరోగ్యం ఆందోళన కరం గా ఉంటే భార్య తరపు బంధువులు నిన్న టి దినం.. అనగా 15-10-2024న ఫోన్ చేసి నీ భార్య ను నీఇంటి కి పిలుచుకొని పోవుదువు అని చెప్పగా వెంటనే రెడ్డిపల్లి నుండి బయలు రి పావగడ కు పోయి ఆటో కోసం గోడ క్రింద కూర్చొని ఉండగా గోడ కూలి రెండు కాళ్లు విరిగినాయి. భార్యను చూచే లోపే దుగ్గెమ్మ చనిపోయింది. శవాన్ని వేసుకొని వచ్చి రెడ్డిపల్లి లో తన ఇంటి ముందర వేసుకొని దహన సంస్కాములకు డబ్బులు లేక. శవం ఒక ప్రక్క కాళ్ళు విరిగిన నరసింహులు ఒక ప్రక్క మంచాన పడినాడు పిల్లలు తన తల్లి ప్రక్కన రోదిస్తూ కూర్చున్నారు. ఈ సన్నివేశం రొద్దం మండలం రెడ్డి పల్లి గ్రామం లో జరిగింది. కావున దయ గల దాతృత్వం ఉన్న వారు ఈ కుటుంబం ను ఆదు కోనేందు ముందుకు వచ్చి. దహన సంస్కారములకు ఆర్థిక సాయం చేయుటకు ముందుకు రావాలని మీడియా ద్వారా స్థానికులు కోరారు.

## జీడిపల్లి రిజర్వాయర్ నుండి సాగునీరు అందించి రైతుల కళ్లల్లో ఆనందం చూపాలి

**ప్రభుత్వాన్ని డిమాండ్ చేసిన సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి రాంభూపాల్**

**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** కరువు కాటకాలతో అల్లాడుతున్న అనంతపురం జిల్లా అభివృద్ధి చెందాలంటే పూర్తిస్థాయిలో సాగునీటినందించి రైతులు కళ్ళల్లో ఆనందం చూపాలని ప్రభుత్వాన్ని సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రాంభూపాల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండల పరిధిలోని బుధవారం రెండవ రోజు కాలువపల్లి, రామసాగరం, జీడిపల్లి గ్రామాలలో బస్సు యాత్ర కొనసాగించారు అనంతరం జీడిపల్లి రిజర్వాయర్ ను పంపు హౌస్ లను పరిశీలించారు అలాగే పెద్ద కాలువలు, చిన్న కాలువలను సిపిఎం నాయకులు పరిశీలించారు ఈ సందర్భంగా సిపిఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. రాంభూపాల్ మాట్లాడుతూ హంద్రీనీవా నుండి జీడిపల్లి రిజర్వాయర్ ద్వారా అనంతపురం జిల్లాకు సాగునీరు అందించే శిలాఫలకం పెచ్చులూడి సితలావస్థకు చేరుకుంది. దీని పరిస్థితి ఇలా ఉంటే అనంతపురం జిల్లాకు ఏ విధంగా సాగునీరు అందిస్తున్నారని ఎద్దేవా చేశారు. అలాగే శ్రీశైలం డ్యాములు నుండి పొంగిపొర్లుతున్న జీడిపల్లి రిజర్వాయర్ కు కృష్ణా జలాలు రాకపోవడం చాలా బాధాకరమన్నారు. అలాగే చిన్న కాలువలను పూర్తి చేసి మండలంలోని చెరువులకు నీరు నింపితే రైతులకు ఎంతో ఉపయోగంగా ఉంటుందన్నారు. అలాగే అర్ధాంతరంగా ఆగిపోయిన పెద్ద కాలువలను పూర్తి చేసి సాగునీరు అందించి రైతులు కళ్ళల్లో ఆనందం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శి రాంభూపాల్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం. బాల రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు చంద్రశేఖర్ రెడ్డి, నాగమణి, కృష్ణమూర్తి, అచ్యుత ప్రసాద్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పుల్లన్న, లక్ష్మీనారాయణ, రామ సాగరం శ్రీనివాసులు రంగనాథ రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పంటలను జాగ్రత్తగా చూసుకోండి

### మూడు రోజుల పాటు వానలు... అధిక వర్షాలు

### కళ్యాణదుర్గం కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఈ చంద్రాయుడు

**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జిల్లాలో రానున్న మూడు రోజులపాటు బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడన ద్రోణి ప్రభావంతో అధిక వర్షాలు కురవనున్నాయని కృషి విజ్ఞాన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త ఈ. చంద్రాయుడు సూర్య మేజర్ న్యూస్ తో పేర్కొన్నారు. పంట పొలాల్లో రసాయనక ఎరువులు పిచికారిని రైతులు వాయిదా వేసుకోవాలని ఆయన సూచించారు. అధిక వర్షాలతో ముంపునకు గురైన చీని బొప్పాయి టమోటా అరటి తదితర పంటలలో గాలి వెలుతురు ప్రసరించే విధంగా చూడాలని కత్తిరించిన మొక్కకు గాలి వెలుతురు ప్రసరించే విధంగా కత్తిరించిన కొమ్మలకు బోర్డ్ పేస్ట్ పోయాలన్నారు ముంపునకు గురైన తోటలలో బంక తెగులు వ్యాప్తి నివారణకు ఒక శాతం బోర్డ్ మిశ్రమం లేక కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాముల నీటికి చొప్పున కలిపి 15 20 రోజుల వ్యవధిలో రెండు మూడు సార్లు వర్షం నిలబడిన తర్వాత పిచికారి చేయాలన్నారు. 5 సంవత్సరములు పైబడిన తోటలలో 325 గ్రాముల యూరియా సూపర్ ఫోస్పెట్ 135 గ్రాములు మ్యూరేట్ ఆఫ్ పోటాష్ అదనంగా ఇవ్వాలన్నారు బొప్పాయి తోటలో నిలబడిన వర్షపు నీటిని తొలగించాలని అక్టోబర్ నవంబర్ మాసాలలో నాటిన బొప్పాయి మొక్కలలో కాండం మొదల్లలో కుళ్ళు వేరు కుళ్ళు తెగుళ్లు వచ్చే అవకాశం ఉన్నందున కాపర్ ఆక్సి క్లోరైడ్ మూడు గ్రాములు లేదా మెటా లక్సిల్ మూడు గ్రాములు లేదా ట్రైకోడెర్మా విరిడి పౌడర్ ని ఐదు నుంచి పది గ్రాములు లీటర్ నీటిలో కలిపి చెట్టు మొదల్ల దగ్గర పోయాలన్నారు. బొప్పాయి తోటకు ఐదు



గ్రాములు 19 19 19లు లేదా 13 0 45 లను సూక్ష్మ పోషకాల లోపాల నివారణకు ఫార్ములా 4 లీటర్ నీటికి 5 గ్రాములు కలిపి 15 రోజులకు రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. అంతేకా కుండా ఎడతెరిపి వర్షాల కారణంగా ఆముదం గెల వేసే దశలో ఉన్నందున భూజు తెగులు ఆశించడానికి అవకాశం ఉంటుందని ఈ తెగుళ్లు ఆశించిన కాయలు గోధుమ రంగు మచ్చలు ఏర్పడి కాయలు మెత్తబడి కుళ్ళి రాలిపోతాయని రైతులు వర్షం తగ్గిన వెంటనే 6/8 గంటల లోపు కార్బెండజం ఒక గ్రామ్ లీటర్ నీటిలో కలిపి పిచ్చికారీ చేసుకుని 20 కిలోల యూరియా 10 కిలోల పొటాషి ఎకరాకు వేసుకున్నట్ల యితే వచ్చే గెలల నష్టాన్ని తగ్గించవచ్చని అరటిపంటలో సిగటాకో ఆకుమచ్చ తెగులు నివారణకు గాను డిఫెనూ కొనజోల్ ఒక మిల్లి/ మినరల్ ఆయిల్ 10 మిల్లీల లీటర్ నీటికి కలుపుకొని పిచికారి చేసుకొని నత్రజని 120 గ్రాములు పొటాష్ 140 గ్రాములు మొక్కకు వేసుకోవాలని టమోటో పంటలో ఆకుముడుత తెగుళ్ళ నివారణకు ప్రాఫి కోనజోల్ ఒక మిల్లి లీటర్ నీటికి కలిపి పిచికారి చేసుకోవాలని నత్రజని 20 కిలోలు పొటాష్ 30 కిలోలు ఎకరాకు వేసుకోవాలని అన్నారు ముఖ్యంగా సూక్ష్మధాత మిశ్రమం ఐదు గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారి చేయాలని వర్షం తగ్గాక మురుగునీరు తొలగించి అంతర సేద్యం చేసుకోవడం వలన త్వరగా ఆరుతుందని అన్నారు. కావున రైతులందరూ పై జాగ్రత్తలు పాటించి అధిక వర్షాలకు తమ తోటలలోని పంటలను రక్షించుకోవాలని రైతు సోదరులకు సూచించారు. ఈ కార్యక్రమం లో సస్యరక్షణ విభాగపు శాస్త్రవేత్త శిరీష, ఉద్యాన శాస్త్రవేత్త యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.



### అభివృద్ధి పనులకు
### భూమి పూజ చేసిన అధికారులు, తెదేపా నాయకులు

**డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ :** మండలంలోని మల్కికేతి గ్రామంలో ఎన్ఆర్జి ఎస్ నిధులతో గ్రామంలో సుమారుగా అభివృద్ధి పనులకు సిసి రోడ్లకు రూపాయలు తొమ్మిది లక్షలతో నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో బుధవారం గ్రామంలోనే తెదేపా నాయకుడు మర్రి స్వామి ఇంటి నుంచి అంగడి కృష్ణా వరకు సిసిరోడ్డు పనులకు భూమి పూజ అధికారులు చేశారు. ఎంపీడీవో దాస నాయక్, ఏఈ సుధాకర్, తెదేపా నాయకులు మర్రి స్వామి, శ్రీకాంత్ రెడ్డి,కలసి సర్పంచ్ మల్లికార్జున, ఉపాధి హామీ సిబ్బంది, రామకృష్ణ, సచివాలయ ఇంజనీర్ సునీత తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పశువుల నిర్మాణ భవనానికి కూడా పునాది వేశారు.

## కొర్రకోడులో 'పొలం పిలుస్తోంది'



**కూడేరు, మేజర్ న్యూస్ :** మండలపరిధి లోని కొర్రకోడు మరియు హంసా పల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి విజయకుమారి మాట్లాడుతూ ఈ అనుబంధ శాఖల అధికారులు తమ శాఖల ద్వారా అమలవుతున్న వివిధ పథకాలను గ్రామ రైతులకు తెలియచేశారు. అలాగే వివిధ పంటలలో మేలైన యాజమాన్య పద్ధతులు, మట్టి పరీక్షల ప్రాతిపదికగా సమగ్ర ఎరువుల యాజమాన్యం ప్రత్యామ్నాయ పంటలు సమగ్ర వ్యవసాయ పద్ధతుల గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూడేరు, కడదర కుంట రెవెన్యూ గ్రామ సర్పంచి లలితమ్మ, స్థానిక ప్రజాప్రతినిధులు ఏకీల రామాంజి, ప్రకాష్ నాయుడు, మారుతి, రామాంజీ, మండల వ్యవ సాయ అధికారి విజయకుమార్, ఉద్యాన అధికారి నెట్టికంటయ్య, విహెచ్ఏ రాజకుమార్ సిబ్బంది మరియు గ్రామ అభ్యుదయ రైతులు పాల్గొన్నారు.

### దొడగట్ట అంగన్వాడి కేంద్రం శిథిలావస్థకు

# చేరినా పట్టించుకోరా?

▸▸ మొదటి పేజీ తరువాయి

ఒకే అంగన్వాడి కేంద్రం ఉంది. ఈ క్రమంలో బీసీ కాలనీలో ఉన్న అంగన్వాడి కేంద్రం శిథిల వ్యవస్థకు చేరి ఎప్పుడు ఏ ప్రమాదం పొంచి ఉందో అర్థం కాక అఘోర అగమ్యాచారంగా మారిందనదంలో సందేహం ఏమీ లేదు. అంగ న్వాడీ కార్యకర్త ఏమి చేయలేని పరిస్థితుల్లో తన ఇంటినీ అంగన్వాడి కేంద్రం గా మార్చేసింది. అంగన్వాడి కేంద్రంలో దాదాపు 50 మంది వరకు పిల్లలు ఉంటారు. ఈ పిల్లలు అంగన్వాడి కేంద్రంలో ఉన్నప్పుడు పెచ్చులూడి పిల్లలపై పడితే దానికి ఎవరు బాధ్యత వహిస్తారని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి నూతన అంగన్వాడి కేంద్రానికి శ్రీకారం చుట్టాలని గ్రామస్తులు భావిస్తున్నారు. గ్రామంలో అభివృద్ధి కొరకు అంగన్వాడి కేంద్రాన్ని నూతన భవనాన్ని కేటాయించి, త్వరత గతిన మంజూరు చేయాలని గ్రామస్తులు విన్నవిస్తున్నారు. ఇది ఇలా ఉండగా గ్రామంలో ఎస్సీ కాలనీకు, బీసీ కాలనికి నకు సుమారు ఒక కిలోమీటర్ దూరమంటుంది. ఈ నేపథ్యంలో అంబేద్కర్ కాలనీకి కూడా నూతన భవనాన్ని మంజూరు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## తల్లి పాల కోసం ఎదురుచూస్తున్న చంటి బిడ్డల్లా...

### మద్యం కోసం ఎదురుచూస్తున్న మందు బాబులు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** తల్లి పాల కోసం ఎదురు చూస్తున్న చంటి పిల్లాడిలాగా మందు కోసం మంద ంబాబులు దుకాణాల వద్ద పడిగాపులు కాస్తూ వేచి చూస్తున్నారు. కనేకల్ మండల కేంద్రం నందు మంగళవారం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు మద్యం విక్రయాలు లేనందువలన మద్యానికి బానిసైన మందుబాబులు మందు కోసం ఉదయం నుండి మధ్యాహ్నం వరకు వేచి చూస్తున్నారు. మద్యం వ్యాను రావడంతో ఒక్కసారిగా వందలాదిమంది మద్యం ప్రియులు మద్యం కోసం వెంపర్లాడుతూ కోటి రూపాయలు లాటరీ తగిలినట్లు వారి ముఖం లో దీపావళి వెలుగులు వెలిగాయి. ఉదయం నుండి మద్యం విక్రయాలు లేనందున మద్యం కు బానిసైన వారు చేతులు తలపై పెట్టుకుని వరల్డ్ కప్ లో ఓడిపోయిన ధోని క్రికెట్ టీం లాగా దిగాలిగా కూర్చున్నారు. ఏది ఏమైనా నూతన మద్యం పాలసీలలో తగ్గిన మద్యం ధరలతో త్వరగా మద్యాన్ని విక్రయించాలని మందు బాబులు కోరుతున్నారు.

## కక్కలపల్లి పంచాయతీలో అభివృద్ధి పనులకు భూమిపూజ



**అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతమ్మ ఆదేశాల మేరకు అనంతపురం రూరల్ మండలం కక్కలపల్లి రూరల్ గ్రామపంచాయతీలో ప్రజాశక్తి నగర్,పురుషోత్తం కాలనీలో అభివృద్ధి పనులకు అధికారులు, స్థానిక నాయకులు బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఈవోఆర్డీ వెంకటనాయుడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరికృష్ణ, ఆర్డబ్ల్యూఎస్ వర్క్ ఇన్స్పెక్టర్ వెంకట్ రెడ్డి, వీఆర్వో స్వామి, పంచాయతీ సెక్రెటరీ ఇద్రైతుల్లా, సచివాలయ సిబ్బంది,టిడిపి నాయకులు ఎక్స్ ఎంపీటీసీ నారాయణస్వామి, ఎక్స్ సర్పంచ్ శంకర, టిడిపి సీనియర్ నాయకులు బండి నరసింహులు, స్టోర్ డీలర్ జూటూరు వెంకటేశులు, మసూద్, గ్రామ తెలుగుదేశం అధ్యక్షులు పలమాసి శ్రీనివాసులు,టిడిపి నాయకులు లక్ష్మయ్య, అన్వర్, నగేష్ ,ఆదినా రాయణ ,శంకర్ రెడ్డి ,బోయ శ్రీనివాసులు ,చిత్ర నారాయణస్వామి, పలమా తిరుపాలు , ప్రజలు పాల్గొన్నారు.

## మునిరాజ సేవలు అభినందనీయం

- జిల్లా ఎస్పీ పి.జగదీష్
- ఏ.ఆర్ అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న జి.మునిరాజకు ఆత్మీయ వీడ్కోలు
- జిల్లా ఎస్పీ చేతుల మీదుగా ఘనంగా సన్మానం



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం ఏ.ఆర్ పోలీసు విభాగానికి ఏ.ఆర్ డీఎస్పీగా జి.మునిరాజ మంచి సేవలు అందించడం అబినందనీయమని జిల్లా ఎస్పీ పి.జగదీష్ పేర్కొ న్నారు. ఏ.ఆర్ అదనపు ఎస్పీగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న జి.మునిరాజకు జిల్లా ఎస్పీ చేతుల మీదుగా సన్మానం చేసి ఆత్మీయ వీడ్కోలు పలికారు. స్థానిక పోలీసు కాన్ఫరెన్స్ హాలులో ఈరోజు వీడ్కోలు సభ నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా ఎస్పీ గారు మాట్లాడారు. అనంతపురం జిల్లా ఏ.ఆర్ విభాగం సిబ్బంది, అధికారులను సమన్వయం చేసుకుని ఇటీవల జరిగిన ఎన్నికలు, ప్రముఖుల బందోబస్తు మరియు ఇతర డ్యూటీలు సమర్ధవంతంగా నిర్వహించేలా ఉత్తమ సేవలు అందించారన్నారు. అనంతరం జిల్లా ఎస్పీ చేతుల మీదుగా జి.మునిరాజను పూలమాల, శాలువాలతో సన్మానించారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ మునిరాజ, కళ్యాణదుర్గం డీఎస్పీ రవికుమార్, పిసిఆర్ సి.ఐ దేవానంద్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, మధు, పలువురు ఆర్ ఎస్ ఐ లు, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, రాష్ట్ర కమిటీ సభ్యులు సూర్యకుమార్, సుధాకర్ రెడ్డి, గాండ్ల హరినాథ్, తేజ్ పాల్, తదితరులు పాల్గొన్నారు.

## అక్కల్ కోట్ సేవా సమాజ్ భక్తులు కొల్హాపూర్ యాత్ర

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం హెచ్ ఎల్ సి కాలనీలోని శ్రీ వల్లి స్వామి, అక్కల్కోట్ మహారాజ్ సేవా సమితి సభ్యులు కొల్హాపూర్ యాత్రకు బయలుదేరారు. ఈ సందర్భంగా సమితి సభ్యులు విజయకుమార్ మాట్లాడుతూ కొల్హాపూర్ యాత్ర ఇది 24వ సారి వెళ్లడం జరుగుతుందన్నారు. ప్రతిసారి 100కు పైగా భక్తులతో వెళ్తూ ఉన్నామన్నారు. ఈ యాత్రకు మాకు స్ఫూర్తిదాయకం శ్రీ వల్లి స్వామి. ఆయన సూచించిన మార్గంలో ఆశ్రమాన్ని నడుపుతున్నామన్నారు. యాత్రలో అధ్యక్షులు చిట్టా శ్రీధర్, కరణం నాగేశ్వరరావు, జై చంద్ర రెడ్డి, సి ఎస్ రాయుడు, నాగ ప్రసాద్ తదితరులు బయలుదేరారు.

## పల్లెలను ప్రగతి వైపు నడిపించడమే ప్రభుత్వ లక్ష్యం



**కూడేరు, మేజర్ న్యూస్ :** పల్లెలను ప్రగతివైపు నడిపించడమే ప్రభుత్వ లక్ష్యమని కూడేరు ఎంపీడీవో కుల్లాయి స్వామి పేర్కొన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగం గా మూడవరోజు బుధవారం పలు గ్రామాల సిసి రోడ్లకు భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిమ్మాపురం గ్రామపం చాయతీ సీసీ రోడ్లకు రూ.19.27లక్షలు, డ్రైనేజుకు రూ.5లక్షలు పి నారా యణపురం గ్రామపంచాయతీ సిసి రోడ్లకు రూ.19.27లక్షలు చోళ సముద్రం గ్రామపంచాయతీ సిసి రోడ్లకు రూ.16.27లక్షలు జాతీయ ఉపాధి హామీ పథకము యొక్క నిధులను కేటాయించామని తెలిపారు. ఈ కార్యక్రమంనకు ఎంపీడీవో కుల్లాయి స్వామి, పంచాయితీ రాజ్ ఎఇ రమణయ్య, ఆర్ డబ్ల్యు ఎస్ ఎఇ నాగదివ్య, ఏపీవో తులసి ప్రసాద్, ఆయా గ్రామాల సర్పంచులు, అధికారులు, టిడిపి నాయకులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## నేడు మున్సిపల్ కార్యాలయంలో

# చికెన్, మటన్, వ్యాపారస్తుల సమావేశం

**తాడిపత్రి మేజర్ న్యూస్:** తాడిపత్రి పట్టణములోని చికెన్, మటన్, ఫిష్, ఎగ్ సప్లై , మరియు కోళ్ల ఫారం యజమానులందరూ నేడు గురువారం సాయంత్రం 4:30 గంటలకు తాడిపత్రి మునిసిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అధ్యక్షతన మున్సిపల్ కార్యాలయ ఆవరణము నందు సమావేశము ఏర్పాటు చేశారు. కావున పట్టణము లోని చికెన్, మటన్ ,ఫిష్, ఎగ్ సప్లై , మరియు కోళ్ల ఫారం యజమానులందరూ సమావేశానికి హాజరుకావాలని పత్రికా ప్రకటనలో తెలిపారు.



## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతతో
# ఎమ్మెల్యే దగ్గుపాటి భేటి

**అనంతపురంలోని పరిటాల నివాసానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్**

**అభివృద్ధికి సంబంధించిన అంశాల గురించి చర్చించుకున్న నేతలు**

**తన స్వగ్రామం బండమీదపల్లిలో పలు అభివృద్ధి కార్యక్రమాల గురించి చర్చ**

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్.. మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతను మర్యాదపూర్వకంగా కలిశారు. బుధవారం అనంతపురంలోని పరిటాల నివాసానికి ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వెళ్లారు. ఎమ్మెల్యే సునీతతో సుమారు అరగంట పాటు పలు అంశాల గురించి చర్చించుకున్నారు. అనంతపురం నగరం– అనంతపురం రూరల్ పరిసర ప్రాంతాల్లో ఉన్న సమస్యలు.. అక్కడ చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి ఇరువురు నేతలు చర్చించారు. అలాగే ఎమ్మెల్యే దగ్గుపాటి స్వగ్రామం అయిన.. రాప్తాడు మండలం బండమీదపల్లిలో జరిగే కార్యక్రమాల గురించి కూడా ఇద్దరు నేతల మధ్య ప్రస్తావనకు వచ్చింది. ఈ భేటి అనంతరం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ రాప్తాడు, అనంతపురం నియోజకవర్గాలు కలిసి ఉన్నాయని.. ఈ ప్రాంతాల్లో చేపట్టాల్సిన వాటి గురించి చర్చించుకున్నట్టు వివరించారు.

## హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా ఏపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా భోగాల తిరుమలరెడ్డి నియామకం



**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియా నేషనల్ చైర్మన్ చిన్నపాటి శ్రీకాంత్ ఆదేశాల మేరకు హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ ఫర్ ఇండియ ఏపీ స్టేట్ జాయింట్ సెక్రెటరీగా భోగాల తిరుమలరెడ్డిని నియమించడం జరిగింది. హెచ్ఆర్సిఐ హక్కుల కు విధేయతగా బాధ్యతలు నిర్వహిస్తానని బి.తిరుమలరెడ్డి తెలిపారు. ఆయన నియామకం పట్ల హెచ్ ఆర్ సి ఐ అనంతపురం జిల్లా మీడియా సెక్రెటరీ మన లక్ష్మీప్రసాద్ అభినందనలు తెలిపారు.

## వర్షాకాలంలో జీవాలకు ఆశించే వ్యాధులు నివారణ చర్యలు

**- పశు సంవర్ధక శాఖ శాస్త్రవేత్త డాక్టర్ హరిణి**



**శెట్టూరు, మేజర్ న్యూస్ :** జీవాల పెంపకంలో ఎన్ని జాగ్రత్తలు తీసుకున్నప్పటికీ వాతావరణంలో వచ్చే మార్పులు వల్ల వ్యాధులు అధికంగా రావటంతో మందలో మరణాల శాతం పెరిగి, రైతులు నష్టపోతున్నారని పశు సంవర్ధక శాఖ శాస్త్రవేత్త డాక్టర్ హరిణి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాకాలం వచ్చిందంటే జీవాల పెంపకందార్లు అత్యంత జాగ్రత్తగా వుండాలని, వర్షాలు ఆలస్యమైనా చాలా వరకు చిరుజల్లులు పడటంతో అక్కడక్కడ పచ్చిక బయళ్లు పెరిగాయని, అయితే కొత్తచిగుళ్లను అనేక క్రిములు ఆశిస్తాయి, వీటిని మేకలు, గొర్రెలు తినడం వల్ల వర్షాకాలంలో పలు వ్యాధులు దాడి చేసే అవకాశం ఉంది. నిర్లక్ష్యం చేస్తే జీవాలు అనారోగ్యానికి గురై చనిపోతాయి. అందువల్ల రైతులు ఈ వర్షాలకు అప్రమత్తంగా వుండాలి. వ్యాధులను గుర్తించగానే తగిన చికిత్స అందిస్తే జీవాల పెంపకం లాభసాటిగా ఉంటుందని చెబుతున్నారు. తొలకరిలో ముఖ్యంగా చిటుక రోగం, నీలి నాలుక, గాలికుంటు వ్యాధి, పిపిఆర్ రోగాలు వస్తాయి. వీటి నివారణ పట్ల అప్రమత్తంగా ఉండి, ముందు జాగ్రత్తగా టీకాలు వేయించుకోవాలి. లేదంటే జీవాలు చనిపోయి తీవ్రనష్టం ఏర్పడుతుందంటూ తెలియజేస్తున్నారు. వర్షాకాలంలో జీవాల కొట్టాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. గొర్రెలు లేదా మేకలు అనారోగ్యానికి గురైతే వెంటనే మందనుండి వేరు చేసి చికిత్స చేయించాలి. ముఖ్యంగా జీవాల మేపులో బలవర్ధకమైన ఆహారం అందుబాటులో వుంచితే, వ్యాధినిరోధక శక్తి వృద్ధిచెంది పెరిగి, ఆరోగ్యంగా పెరుగుతాయి. వర్షాకాలంలో జీవాల పెంపకం దారులు నిర్లక్ష్యం వహిస్తే, అనారోగ్యానికి గురై చనిపోతాయి. దీనివల్ల ఆర్థికంగా ఎంతో నష్టం కలుగుతుంది. వ్యాధులను గుర్తించన వెంటనే తగిన చికిత్స అందిస్తే జీవాల పెంపకం లాభసాటిగా ఉంటుందనీ సూచించారు.

# జేఎన్టీయూలో అంతర్జాతీయ కాన్ఫరెన్స్..



**జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించిన ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు**




**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనంతపురం ఇంజనీరింగ్ కళాశాల కెమికల్ ఇంజనీరింగ్ విభాగంలో బుధవారం మూడు రోజుల అంతర్జాతీయ కాన్ఫరెన్స్ను ఉపకులపతి ఆచార్య సుదర్శన్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వీసీ మాట్లాడు తూ.. ఎన్విరాన్మెంట్ సస్టబిలిటీ అనేది చాలా ముఖ్యమని మనం చేసే ప్రతి పనిలోనూ పర్యావర ణంలోను మార్పులు వస్తాయన్నారు. ఈ మార్పులు రాకుండా ఉండాలంటే నెంబర్ ఇన్ టెక్నాలజీ అనేది చాలా ప్రాముఖ్యంగా ఉంటుందని తెలిపారు. ఆచార్య సీఎం మూర్తి మాట్లాడుతూ.. ఇండియన్ మెంబరిన్ సొసైటీ అనేది 1987లో స్థాపించబడిందని తెలిపారు. డాక్టర్ ఎస్ శ్రీధర్ ( ఐఐసిటి హైదరాబాద్) మాట్లాడుతూ గ్లోబల్ వార్మింగ్ ని కంట్రోల్ చేయడం కోసం కార్బన్ డయాక్సైడ్ ని తగ్గించాలంటే ఈ మెంబరిన్ టెక్నాలజీ అనేది చాలా ఉపయోగమని తెలిపారు. అలాగే ప్రస్తుత విద్యార్థులు దీనిని ఉపయోగించి పర్యావరణాన్ని ఎలా కాపాడుకోవాలో వివరించారు. రిజిస్ట్రార్ ఆచార్య కృష్ణయ్య మాట్లాడుతూ.. మెంబరిన్ టెక్నాలజీలో రకరకాల టెక్నిక్స్ ఉన్నాయని, గ్రౌండ్ వాటర్ పొల్యూషన్ కాకుండా ఉండడానికి ఇది చాలా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇంతకు ముందు మెంబరిన్ బయట నుండి కొనేవారమని కానీ ఇప్పుడు ఇండియాలో చాలా కంపెనీలు తయారు చేస్తున్నాయని తెలిపారు. ప్రొఫెసర్ ఆచార్య ఎస్వీ సత్యనారాయణ మాట్లాడుతూ... క్లీన్ టెక్నాలజీ కోసం మెంబరిన్ టెక్నాల జీ అనేది బాగా ఉపయోగపడు తుందన్నారు. ఈ సదస్సును ఇండియన్ సొసైటీ, జేఎన్టీయూఏ కెమికల్ ఇంజనీరింగ్ విభాగం అనంతపురం ఆధ్వర్యంలో నిర్వహిం చారు. ఇలాంటి ప్రోగ్రామ్ ప్రతి సంవత్సరం అక్టోబర్ 16వ తేదీన జరుగుతుందని, అక్టోబర్ 16న ఆచార్య సౌరీ రాజన్ పుట్టినరోజు సందర్భంగా జరుగుతుందన్నారు. గత సంవత్సరం ఎమ్మెస్ యూనివర్సిటీ బరోడా వారు ఈ కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు. వచ్చే సంవత్సరం ఐఐటి ముంబై వారు నిర్వహిస్తారని, ఈ సదస్సు జేఎన్టీయూ అనంతపురానికి రావడం చాలా గర్వకారణం అని తెలిపారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య చెన్నారెడ్డి అధ్యక్షత వహించగా.. కన్వీనర్ గా ఆచార్య ఎస్ వి సత్యనారాయణ, కో కన్వీనర్ గా ఆచార్య దిలీప్ కుమార్ వ్యవహరించారు. కార్యక్రమంలో యూనివర్సిటీ డైరెక్టర్లు, ఎస్కేయూ మాజీ రిజిస్ట్రార్ ఆచార్య కె. సుధాకర్ బాబు, సీనియర్ ఆచార్యులు కె. హేమచంద్రారెడ్డి, హెచ్ ఓ డి లు కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య వసుంధర, బోధన బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# జోరుగా వడ్డీ దందా..!!

▸▸ మొదటి పేజీ తరువాయి

మారుతోంది. వెరసి మండలంలో ఏజెన్సీలో వడ్డీదందా, ప్రైవేటు చిట్టీ వ్యాపారం మూడు పువ్వులు ఆరుకాయలుగా సాగుతున్నాయి. అత్యవసరాల కోసం తీసుకున్న అప్పు మొత్తానికి శక్తికి మించి వడ్డీ కడుతూ భౌతికంగా, మానసికంగా, ఆర్థికంగా కుంగిపోతున్న కుటుంబాలు బుక్కరాయసముద్రం మండల వ్యాప్తంగా ఎన్నో ఉన్నాయి. ముఖ్యంగా భవన నిర్మాణ కార్మికులు, చిరు వ్యాపారులు, చిన్న, చిన్న వ్యాపారాలు చేసుకునేవారు, రోజు కూలీ చేసుకునేవారే ఈ వడ్డీ వ్యాపారుల టార్గెట్. సులభ వాయిదా పద్ధతిలో చెల్లించవచ్చు అంటూ ఆశ చూపుతూ అక్రమంగా వ్యాపారం కొనసాగిస్తున్నారు. ముందుగా వీరు చెప్పే మాటలకు, వడ్డీ కట్టే విధానానికి పొంతన ఏ మాత్రం ఉండదు. ముందు నూటికి రెండు రూపాయల వడ్డీ.. వారానికి కొంత చెల్లిస్తే సరిపోతుంది అంటూ మూడు నెలల కాలపరిమితిని విధిస్తారు. కానీ, చివరికి మొత్తం చెల్లించేటప్పటికి రూ.6 పైగానే వరకు చెల్లించవలసిన పరిస్థితి ఎదురవుతుంది.

## ఫిర్యాదు వచ్చిన వెంటనే చర్యలు తీసుకుంటాం

చట్టం దృష్టిలో అందరూ సమానులే, అధిక వడ్డీకి అప్పులే ఇచ్చే వ్యాపారులపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని, వారిపై కేసులు కూడా నమోదు చేస్తామన్నారు. మండలంలో పేకాట, వాట్సప్‌లలో రెచ్చగొట్టే విధంగా మెసేజ్లు పెట్టే వారిపై కూడా ప్రత్యేక దృష్టి పెట్టినట్లు ఆయన తెలిపారు.

**• సిఐ కరుణాకర్**



ఎందుకు ఇంత వసూలు చేస్తున్నారని ప్రశ్నిస్తే ఇది వడ్డీ వ్యాపారం ఇలానే ఉంటుంది.. మీరు ఒకవేళ చెల్లించలేకపోతే మీరు ఇచ్చిన ప్రాంసరీ నోటు మా వద్ద ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడుతున్నారు. నిబంధనలు ఏం చెబుతున్నాయి.

### నిబంధనలకు నీళ్లు...

వడ్డీ వ్యాపారం చేయడానికి ప్రభుత్వ ప్రత్యేక నిబంధనలు విధించింది. వడ్డీ తీసుకునే ప్రజలపై భారం పడకుండా, ఇబ్బందులు కలగకుండా చట్టాల్ని రూపొందించింది. దీని కోసం మనీ లెండింగ్ యాక్టును అమలులోకి తెచ్చింది. ఈ చట్టం ప్రకారం ప్రభుత్వ అనుమతి తీసుకుంటేనే వడ్డీ వ్యాపారం చేయొచ్చు. దీని కోసం తహసీల్దార్ కార్యాల యంలో ఫారాలు పూరించి రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. వడ్డీ ఏడాదికి నిర్ణీత శాతంలోపు మాత్రమే తీసుకోవాలి. ఎన్ని నెలలు వడ్డీ ఇస్తారో దాని ప్రకారం విభజించుకోవాలి. ఏటా లెక్కలు రెవెన్యూ అధికారులు పరి శీలించాలి. దీనికి తోడు ఈ వ్యాపారానికి ఆదాయపు పన్ను చెల్లించాలి. ఎక్కడా వ్యాపారులు ఈ అనుమతులు తీసుకోవడం లేదు.

### మండలంలో ఇప్పటికే ముగ్గురు ఆత్మహత్యలు

మండలంలోని పసులూరు గ్రామంలో ఇద్దరు యువకులు, రెడ్డిపల్లి గ్రామానికి చెందిన ఒకరు వడ్డీ వ్యాపారుల ఆగడాలు భరించలేక ఆత్మహత్యలకు పాల్పడిన సంఘటనలు కళ్ళముందే కనిపించే వాస్తవాలు. ఇప్పటికైనా అధిక వడ్డీలకు ఇచ్చే వ్యాపారులు పై తగు చర్యలు తీసుకోకపోతే భవిష్యత్తులో మరిన్ని మరణాలను కళ్ళముందు చూడాల్సిన పరిస్థితి నెలకొంటుందని మండల ప్రజలు వాపోతున్నారు.

## సీజనల్ వ్యాధులు ప్రబలకుండా... గ్రామాల్లో విస్తృత చర్యలు చేపట్టాలి

**- గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్**

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** పట్టణముతో పాటు మండల వ్యాప్తంగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు నేపథ్యంలో ఎక్కడా సీజనల్ వ్యాధులు ప్రబలకుండ ప్రజల్లో విస్తృత అవగాహన పెంచాలని గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్ తెలిపారు. బుధవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఆర్డీవో శ్రీనివాస్ ఎంపీడీవో రవి ప్రసాద్, ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి బత్తుల కోదండరామిరెడ్డితో కలిసి విలేకరులతో మాట్లాడారు. అన్ని గ్రామాల్లో డెంగ్యూ, మలేరియా, చికెన్ గునియా లాంటి విష జ్వరాలు ప్రబలకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఎంపీడీవో రవి ప్రసాద్ మాట్లాడుతూ గ్రామాల్లో సీజనల్ వ్యాధులు



ప్రబలకుండా మురికి కాలువలు, వరద నీటి మార్గాల పరిశుభ్రత, మురిగినీటి కాలువలను శుభ్రం చేయించినట్లు తెలిపారు. పట్టణముతో పాటు గ్రామాల్లో వర్షపు నీటి ప్రవాహానికి అడ్డంకి గా ఉన్న ప్లాస్టిక్ వ్యర్థాలు, చెత్తాచెదారాన్ని తొలగించి మురుగు, వరద నీటి ప్రవాహానికి వర్గం సుగమం చేసినట్లు చెప్పారు. ఉరవకొండ డివిజన్ మలేరియా సబ్ యూనిట్ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి మాట్లాడుతూ వివిధ శాఖల అధికారులతో పాటు మండల స్థాయి అధికారులను సమన్వయం చేసుకొని మండల వ్యాప్తంగా ఎలాంటి దుర్ఘటనలు జరగకుండా అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.గ్రామాల్లో అన్నిచోట్ల మంచినీటి ట్యాంకులను శుభ్రపరచి, క్లోరినేషన్ కు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. అన్ని గ్రామాల్లో వైద్య ఆరోగ్య సిబ్బంది చేత జర సర్వే చేస్తున్నట్లు తెలిపారు. నీటి నిల్వలు ఉన్న ప్రాంతాల్లో యాంటీ లార్వా స్ప్రేయింగ్ ఆపరేషన్, ఆయిల్ బాల్స్ వేయడం లాంటి చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. స్థానిక ఎంపీడీవో రవి ప్రసాద్, తహసిల్దార్ ఎస్. మహబూబ్ బాషా సహాయ సహకారాలతో ఎప్పటికప్పుడు వరదలు, అధిక వర్షపాతం గురించి సమాచారం సేకరిస్తున్నట్లు బత్తుల కోదండరామిరెడ్డి పేర్కొన్నారు. గుంతకల్ ఆర్డీవో శ్రీనివాస్ చేతుల మీదుగా రాష్ట్ర ప్రభుత్వం ముదిరించిన జాతీయ కీటక వ్యాధుల నియంత్రణ కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్ డ్రైవర్ సర్కస్ ఫీట్లు..

## - వర్షంలో బస్సు నడపటానికి అగచాట్లు



కదిరి, మేజర్‌న్యూస్ : అల్పపీడనం ప్రభావం కారణంగా బుధవారం రోజంతా వర్షం కురిసింది. ప్రయాణికుల దృష్ట్యా అధికారులు యధా విధిగా ఆర్టీసీ బస్సులు తిప్పారు. అయితే కదిరి నుండి రాయచోటి బస్ సర్వీస్ బస్ డ్రైవర్ సర్కస్ ఫీట్ల అనుభవించడం జరిగింది. బస్సు అద్దం ముందు వైబర్లు లేకపోవడంతో వర్షం కురుస్తుండగా డ్రైవర్‌కు రోడ్డుకు సరిగా కనిపించకపోవడంతో డ్రైవర్ అద్దంపై పడుతున్న నీటిని తుడుచుకొంటూ బస్సును నడిపాల్సివచ్చింది. దీనితో బస్సులోని ప్రయాణికులు డ్రైవర్ పడుతున్న ఇబ్బందులను చూసి అయ్యో అంటూ..వాపోవడం జరిగింది.

# దేవరచెరువును పరిశీలించిన అధికారులు



కదిరి, మేజర్‌న్యూస్ : భారీ వర్షాలు కురుస్తుండగా బుధవారం ఉదయం కదిరి పట్టణ సమీపంలోని దేవరచెరువును తహశీల్దార్ మురళిక్రిష్ణ, ఎంపీడీఓ పోలప్పలు పరిశీలిం చారు. భారీ వర్షంతో చెరువులోకి ఎక్కువ వర్షపు నీరు వచ్చేచేరే అవకాశం ఉందని, అంతే కాకుండా గురువారం సైతం భారీ వర్షం ఉందని వాతావరణ శాఖ, జిల్లా అధికారుల ఆదేశాల మేరకు చెరువు వల్ల ప్రజలకు ఎలాంటి ముప్పు లేకుండా ముందస్తు జాగ్రత్తల తీసుకోవడానికి పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. చెరువు కట్టతో పాటు మరువ ప్రాంతానికి పరిశీలించారు. సిబ్బందికి ఎక్కువ వర్షం కురిస్తే మరువ ఎక్కువ వస్తే తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించారు. కార్యక్రమంలో ఇరిగేషన్ మహేష్ , పంచాయతీ కార్యదర్శులు విజయ్ కేధర్‌నాథ్, మహేష్, శైలజ, వీఆర్‌ఏ నాగభూషణ తదితరులు ఉన్నారు.

# శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం



హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : భగవాన్ బాబావారి దివ్య ఆశీస్సులతో బుధవారం నాడు 'ప్రపంచ ఆహార దినోత్సవం' సందర్భంగా హిందూపురం శ్రీ సత్య సాయి సేవా సమితి యువజన విభాగం ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సర్కిల్‌లో స్పెషల్ నారాయణ సేవ చలివేంద్ర కేంద్రం వద్ద దాదాపు 600మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన విభాగం , సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌బికె ఫాన్స్ ఆధ్వర్యంలో బాలయ్యకు గజమాలతో ఘనసత్కారం

హిందూపురం టౌన్, మేజర్ న్యూస్ : హైదరాబాద్ రామానాయుడు స్టూడియోలో అఖండ 2 తాండవం ఓపెన్ షాట్ పూజా కార్యక్రమం డైరెక్టర్ బోయపాటి శ్రీను, హీరో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ, చిత్రం యూనిట్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలిండియా ఎన్.బి.కె ఫాన్స్ ఆధ్వర్యంలో హీరో నందమూరి బాలకృష్ణ కు గజ పూలమాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా ఎన్.బి.కె ఫ్యాన్స్ కన్వీనర్ హిందూపురం నంబూరి సతీష్ కుమార్, వరంగల్ శ్రీధర్, ఏలూరు తిలక్, తదితరులు పాల్గొన్నారు.



# నగరంలో ఎలాంటి వ్యాపారానికైనా మా సహకారం ఉంటుంది

## - వైభవ్ జువెలర్స్ ప్రారంభోత్సవంలో అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్

## - కార్యక్రమంలో పాల్గొన్న కళ్యాణదుర్గం ఎమ్మెల్యే సురేంద్రబాబు, అంజనాసిన్హా

## - నగరానికి వచ్చే వ్యాపార సంస్థల్లో స్థానికులకే అవకాశం ఇవ్వాలి.. ఎమ్మెల్యే దగ్గుపాటి



**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** అనంతపురం నగరంలో వ్యాపార సంస్థలకు, పరిశ్రమలు, మాల్స్ ఏర్పాటుకు తమ వంతు సహకారం కచ్చితంగా ఉంటుందని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. నగరంలో వైభవ్ జ్యువెలర్స్ 16వ శాఖను ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు, అంజనా సిన్హా ఐపీఎస్ ఇతర ప్రము ఖులు పాల్గొన్నారు. జువెలర్స్ నిర్వాహకులు ఎమ్మెల్యేలకు ఘన స్వాగతం పలికారు. నగల దుకాణం ప్రారంభం అనంతరం.. అక్కడ ఏర్పాటు చేసిన ఆభరణాలు, వాటి ధరలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ వైభవ్ జువెలర్స్ వంటి వ్యాపార సంస్థలు అనంతపురం రావడం ఇక్కడ అభివృద్ధి సూచికగా భావించవచ్చన్నారు. నగరం విస్తరిస్తుండటం అలాగే ఇక్కడ మంచి వాతావరణం ఉండటం వలనే ఇలాంటి పెద్ద వ్యాపార సంస్థలు వస్తున్నాయన్నారు. అయితే ఈ వ్యాపార సంస్థల్లో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు ఇవ్వాలని ఆయన సూచించారు. అనంతపురం నగరం ఒక ప్రశాంతమైన ప్రాంతమని.. ఇక్కడ ఎలాంటి వ్యాపారమైన చేసుకోవచ్చన్నారు. దానికి మా సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అనంతరం ఎమ్మెల్యేలను జువెలర్స్ యాజమాన్యం ఘనంగా సత్కరించింది.

# సరికొత్తగా మధ్యాహ్న భోజనం

## - నాణ్యమైన మెనూ మార్పుపై అభిప్రాయాల సేకరణ

## - తాడిపత్రి మున్సిపాలిటీ, రూరల్‌లో మొత్తం పాఠశాలల సంఖ్య 85, విద్యార్థుల సంఖ్య 8995



**తాడిపత్రి, మేజర్ న్యూస్:** ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మధ్యాహ్నం భోజనంలో నాణ్యమైన మెనూ అందించేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు చేపట్టింది. మెనూలో ఇకపై మార్పులు చేయనున్నారు. వంటకాల జాబితాలో కొత్త రకాలు ఉన్నట్లు తెలుస్తోంది. గత వైసిపి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకాన్ని అస్తవ్యస్తం చేసింది. సకాలంలో బిల్లులు చెల్లించకపోవడంతో మెనూ సక్రమంగా అమలు కాలేదు. నిర్వాహకులు పెట్టిందే విద్యార్థులు తినాల్సిన పరిస్థితి. మెనూ సరిగ్గా లేదని మార్పులు చేయాలని విద్యార్థులు, తల్లిదండ్రులు ఎప్పటి నుంచో కోరుతున్నారు. ఈ క్రమంలోనే చాలామంది విద్యార్థులు అయిష్టంగానే భోజనాలు చేస్తున్నారు. మరి కొందరు ఇంటికి వెళ్లి తిని వస్తున్నారు. కూటమి ప్రభుత్వం విద్యార్థులకు నచ్చేలా మెనూ రూపకల్పన చర్యలు చేపట్టింది. జిల్లా స్థాయిలో చర్చించి మెనూలో మార్పులకు శ్రీకారం చుట్టింది. అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో అధికారులు, విద్యార్థులు, ఎంఈఓలు, ప్రధానోపాధ్యాయులు, పథక నిర్వాహకులు, యాజమాన్య కమిటీ సభ్యులతో మాట్లాడి అభిప్రాయాలు సేకరించారు. జిల్లా విద్యాశాఖ అధికారి కొత్త మెనూ ఉపయోగించిన నివేదికను కలెక్టర్ కు అందించారు. అన్నం, సాంబారు, గుడ్డుతో కూర, స్వీటు, జీరా రైస్ తో పాటు పలు రకాల అభిప్రాయాలు వ్యక్తం అయినట్లు తెలుస్తోంది. ఈ నివేదికను కలెక్టర్ ప్రభుత్వానికి పంపారు. ఇలా రాష్ట్ర స్థాయిలో వచ్చిన అభిప్రాయాలను పరిశీలించి కొత్త మెనూ రూపొందిస్తారు. ఇప్పటికే ఈ ప్రక్రియ తొలిదశకు వచ్చినట్లు.. దీపావళి నుంచి కొత్త మెనూ అమలు కానున్నట్లు సమాచారం. ప్రస్తుత మెనూపై విద్యార్థులు చాలా మంది పెదవి విరుస్తున్నారు. ఉడికించిన గుడ్డు తినటానికి పచ్చడి, రాగి జావా తీసుకోవటానికి ఆసక్తి చూపడం లేదు. గుడ్డు బదులు కోడిగుడ్డు కూర, మజ్జిగ, రాగి లడ్డు లేదా బిస్కెట్ ఇస్తే బాగుంటుందని సూచనలు వచ్చాయి. ఇప్పటికే మెనూ పై అభిప్రాయాలను సేకరించి నివేదికను కలెక్టర్ అందించనున్నట్లు జిల్లా విద్యాశాఖ వర్గాలు తెలిపాయి.

# పారిశుధ్యంపై దృష్టి సారించండి : నగర మేయర్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలో తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాల వల్ల ఎక్కడా వర్షపునీరు ఇళ్లలోకి వెళ్లకుండా ఎప్పటికప్పుడు వంకలు,కాలువలు శుభ్రం చేయాలని నగర మేయర్ మహమ్మద్ వసీం సలీం అధికారులను ఆదేశించారు. నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం మేయర్ మహమ్మద్ వసీం పర్యటించారు. ఈ సందర్భంగా మేయర్ వసీం మాట్లాడుతూ తుఫాన్ ప్రభావంతో కురుస్తున్న వర్షాలు మరో 2 రెండు రోజుల వరకు వచ్చే అవకాశం ఉన్నందున పరిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. వర్షపునీటి ప్రవాహానికి అడ్డంకి లేకుండా కాలువలలో వ్యర్థాలను తొలగించాలని ఆయన సూచించారు. వంకల వద్ద ప్రత్యేకంగా జేసీబీలు ఏర్పాటు చేసి ఎప్పటికప్పుడు వ్యర్థాలను తొలగించాలన్నారు. నగరంలో ఏ ఒక్క ప్రాంతంలోను వర్షపునీరు ఇళ్లలోకి వచ్చాయన్న ఫిర్యాదులు రాకుండా చూసుకోవాలన్నారు. అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, సచివాలయం సిబ్బంది మీ పరిధిలో పర్యటించి ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. మేయర్ వెంట కార్పొరేటర్ సైపుల్లా బేగ్,ఎంహెచ్ఓ విష్ణుమూర్తి, డిఈలు చంద్రశేఖర్, ద్రాక్షాయణి,వైసీపీ నాయకులు రవీంద్రారెడ్డి, రామచంద్ర,కాకర్ల శీనా తదితరులు పాల్గొన్నారు.

# మద్యం షాపుపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి

**రూ.పది లక్షల వరకు నష్టపోయానని బాధితుడి ఆవేదన**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ఎర్రగుంటలో నూతన మద్యం షాపును ప్రారంభించిన కొన్ని గంటల్లోనే గుర్తుతెలియని వ్యక్తులు మద్యం షాపుపై దాడి చేసి, పది లక్షల వరకు ఆస్తి నష్టం జరిగినట్లు బాధితుడు బాలి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు షాపులోని తాళాలను బద్దలు కొట్టి సెక్యూరిటీని బెదిరించి బ్రాందీ బీరు బాటిల్లను పూర్తిగా ధ్వంసం చేయడం జరిగిందని, అదేవిధంగా కంప్యూటర్ ఇతర పరికరాలను కూడా ధ్వంసం చేసి సీసీ కెమెరాలు సైతం పగలగొట్టడం జరిగిందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మద్యం సిండికేట్ లో చేరని వైన్ షాపులపై దౌర్జన్యం చేయడం జరిగిందని వైయస్సార్సీపీ నాయకుడుగా ఉన్న నా దుకాణం పై దాడి చేయడం ఎంతవరకు సమంజసమని వారు తెలిపారు. చట్టపరంగా తాను మద్యం దుకాణమునకు దరఖాస్తు చేసుకొని, జిల్లా అధికారులు కూడా కేటాయించడం జరిగిందని తెలిపారు. కూటమి పార్టీల మద్యం మాఫియా రెచ్చిపోయిందని తెలిపారు. సిండికేట్ లో చేరని మద్యం దుకాణదారులను బెదిరించడం షాపులను ధ్వంసం చేయడం పరిపాటిగా మారిపోయింది అని తెలిపారు. మద్యం సిండికేట్ లోకి తాను చేరేందుకు నిరాకరించడం వలన మంగళవారం అర్ధరాత్రి సమయంలో వైఎస్సార్సీపీ నాయకుడు బాలి రెడ్డి అను తనపై, దుకాణంపై దాడి చేయడం సరైన పద్ధతి కాదని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో మొత్తం 20 మద్యం దుకాణాలకు ఇటీవల టెండర్లను నిర్వహించి లాటరీలో విజేతల్లో తన పేరు కూడా ఉందని తెలిపారు. వీటిలో 80 శాతానికి పైగా కూటమి పార్టీల వారికే దుకాణాలు ఉన్నాయని, మిగిలిన 20 శాతము దుకాణాలు తతస్తులుగా వైసిపి సానుభూతిపరులుగా దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. నన్ను బెదిరించినట్లే నా మద్యం దుకాణం పై దాడి చేయడం జరగడం, నన్ను తీవ్ర మనోవేదనకు గురి చేసిందని తెలిపారు. ఇది ముమ్మాటికీ ఎన్డీఏ కూటమి నాయకుల చెరువుతోనే



జరిగిందని వారు తెలిపారు. మద్యం దుకాణంలో ఉన్న పది లక్షల మద్యం స్టాకును ఇనుపరాడులతో దాడి చేసి మద్యం బాటిల్లను పగలగొట్టడం జరిగిందని తెలిపారు. అంతే కాకుండా చేతికి అందినంత మద్యం దుకాణాలను కూడా దోచుకోని పదాలు కావడం జరిగిందన్నారు. స్థానికుల ద్వారా తాను సమాచారాన్ని అందుకొని పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని తెలిపారు. తదుపరి డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో సంఘటన స్థలాన్ని సందర్శించి దర్యాప్తుని చేపట్టారు. ఎన్డీఏ కూటమి దౌర్జన్యాలకు తాను భయపడేది లేదని వారు స్పష్టం చేశారు. నియోజకవర్గంలో తనకు ఏడో నెంబర్ మద్యం దుకాణం తన మిత్రుడు కామిరెడ్డిపల్లి రవీందర్ రెడ్డి కి మూడవ నెంబర్ మద్య దుకాణము వేలంపాటలో దక్కించుకోవడం జరిగిందని తెలిపారు. సిండికేట్ లో చేరాలని నాయకుల తీవ్రమైన ఒత్తిడి తెచ్చిన తాము బెదరలేదని తెలిపారు. ధనార్జన కోసం ప్రజలను పీడించడం కూటమి నాయకులు ఇకనైనా మానుకోవాలని వారు హితవు పలికారు. ఎన్ని ఇబ్బందులు భవిష్యత్తులో ఎదురైనా కూడా మద్యం దుకాణం నడిపి తీరుతామని వారు స్పష్టం చేశారు. ప్రభుత్వం సిండికేట్ దారులపై చర్యలు తీసుకొని మాకు రక్షణ కల్పించాలని తెలిపారు. ఈ దాడికి సంబంధించి పోలీసులు సీరియస్గా తీసుకోగా సిసి ఫుటేజ్ ఆధారంగా నిందితులను గుర్తించడం జరిగిందన్నారు. ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ నియోజకవర్గంలో మద్యం సిండికేటులు, గొడవలు సృష్టించడం, నివారణ చర్యలు చేపట్టకపోవడం సరైన పద్ధతి కాదని, మాకు న్యాయం చేసే విధంగా సంబంధిత అధికారులు ప్రభుత్వము తగిన చర్యలు వెనువెంటనే తీసుకోవాలని వారు తెలిపారు.

# 19న జాబ్ మేళా నిర్వహణ

**- పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకట సురేష్ బాబు**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ నెల 19వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ జే. వెంకట సురేష్ బాబు, ఏపీ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారి బి. హరికృష్ణ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, ధర్మవరం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతీ యువకుల కొరకు ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ జాబ్ మేళా ధర్మవరం పట్టణంలోని తారకరామాపురం- గుట్ట కింద పల్లి లో గల ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహిస్తున్నామని తెలిపారు. రెండు కంపెనీల కొరకు ఈ ఉద్యోగం ఎలా నిర్వహిస్తున్నా మని, ఇందులో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిప్లమా, డిగ్రీ, పీజీ



పూర్తి చేసి 18 నుండి 35 సంవత్సరాల లోపు ఉన్నవారు అందరూ కూడా అర్హులేనని తెలిపారు. నెలకు 15వేల రూపాయల నుండి 25 వేల రూపాయల వరకు జీతం ఉంటుందని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారు హైదరాబాదు, బెంగ ళూ రులో ఉద్యోగము చేయాల్సి ఉంటుందని తెలిపారు. ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు తమ బయోడేటా తో పాటు ఆధార్ కార్డు, విద్య అర్హత పత్రాలు తీసుకొని 19వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరు కావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు సెల్ నెంబర్ 9182288465కు సంప్ర ˘దించాలని తెలిపారు. ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## వర్షపు నీరు, సమస్య ఉన్న ప్రాంతాలను పరిశీలించిన తహాశీల్దారు



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అల్పపీడల ద్రోని ప్రభావంతో ఏడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో తహాశీల్దార్ ఎస్. మహబూబ్ బాషా పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్, మండల సర్వేయర్ రత్నాకర్ బాబు, ఉరవకొండ సబ్ డివిజన్ మలేరియా నియంత్రణ అధికారి భక్తుల కోదండరామిరెడ్డి తో కలిసి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అనుసరించిన విధానాలను ప్రజలకు వివరించారు. పట్టణంలో పలు ప్రాంతాలలో పర్యటించి డ్రైనేజీ సమస్య, వర్షపు నీళ్ళు నిల్వ ఉన్న ప్రాంతాలను సమన్వయంతో పరిశీలించారు. అక్కడ చేపట్టాల్సిన ముందస్తు చర్యలను పంచాయతీ సిబ్బందికి తెలియజేశారు. పంచాయతీ కార్యదర్శి గౌస్ సాహెబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఐదు సచివాలయాల వైద్య ఆరోగ్య సిబ్బంది, ఆశ, ఆరోగ్య కార్యకర్తలు పట్టణంలోని 20వార్డులలో ప్రతి ఇంటిని సందర్శించి సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ప్రతి ఇంటికి కీటక జనిత వ్యాధి నిర్మూలన కరపత్రాలతో పాటు పారాసెటమాల్ మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ రామకృష్ణ, గ్రామ పంచాయతీ సిబ్బంది, సచివాలయ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీ అయ్యప్ప స్వామికి ప్రత్యేక పూజలు



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కనేకల్ మండల కేంద్రం చెరువు కట్ట రోడ్డులో వెలిసిన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయము నందు శ్రీ అయ్యప్ప స్వామికి బుధవారంన ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు వినయ్ స్వామి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయాన్నే స్వామివారికి గంగపూజ, పంచామృత అభిషేకం నెయ్యి, అభిషేకం మహా మంగళ హారతి మంత్రపుష్పం ప్రసాదం వినియోగించారు. సాయంత్రం 6గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి ఉత్సవమూర్తిని మేళ తాళాలతో భక్తుల మధ్య గుడి చుట్టు ప్రాకారోత్సవం నిర్వహించారు. అనంతరం భజన కార్యక్రమాలతో స్వామివారిని భక్తాదులు దర్శించుకున్నారు.

## మద్యం షాపును ప్రారంభించిన మంత్రి భర్త

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలోని 32, 33, 34 మద్యం షాపులకు లాటరీ విధానంలో దక్కించుకున్న యజమానులు ప్రభుత్వా నిబంధనల ప్రకారం నూతనంగా షాపులను బుధవారం ఏర్పాటు చేసుకోవడం అందుకు ముఖ్యులుగా రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ, చేనేత



జౌళి టెక్స్టైల్ శాఖ మంత్రి సవితమ్మ భర్త సీనియర్ నాయకులు వెంకటేశ్వరరావు హాజరై రిబ్బన్ కట్ చేసి నూతన మద్యం షాపును ప్రారంభించారు. ప్రభుత్వం అందజేసిన మద్యం షాపు లైసెన్స్ యజమానులకు అందజేశారు. వర్షం పడుతున్నప్పటికీ లెక్కచేయకుండా మద్యం ప్రియులు కొనుగోలు చేయడానికి పెద్ద ఎత్తున హాజరయ్యారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల కన్వీనర్ సిద్ధలింగప్ప, టౌన్ కన్వీనర్ వడ్డే సూరి, డివి ఆంజనేయులు, పెనుకొండ ప్రసాద్ యాదవ్, సుభాష్, సోమశేఖర్, హరికృష్ణ యాదవ్, శ్రీరాములు, మాజీ జెడ్పిటిసి వెంకటరాముడు, ఆకుల రమణ, మాజీ ఎంపీటీసీ క్రిష్టప్ప, ప్రభాకర్ యాదవ్, అమరపు యాదవ్, నాగరాజ్ యాదవ్, సిసి హరి, సూరి, మద్దిలేటి, మోహన్, రామకృష్ణ, నరసింహమూర్తి, రంగా, శ్రీధర్, శివ, జగదీష్ తదితర నాయకులు, అభిమానులు, మద్యం ప్రియులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.

## శానిటరీ కార్మికుల సమస్యలను పరిష్కరించండి

**- సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, కో కన్వీనర్ అయూబ్ కాన్**

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పాఠశాలల్లో గల శానిటరీ వర్కర్స్ సమస్యలను వెంటనే పరిష్కరించే విధంగా కృషి చేయాలని కోరుతూ ఎంఈఓ లకు వినతి పత్రాన్ని సిఐటియు నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు మండల కన్వీనర్ జే వి రమణ, కో కన్వీనర్ అయూబ్ ఖాన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల యందు పనిచేస్తున్న శానిటరీ కార్మికుల సమస్యలు పరిష్కారం కాకపోవడంతో ఎన్నో ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకుని వెళ్లి సమస్యలు పరిష్కరించే విధంగా కృషి




చేయాలని తాము కోరడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగానే ఈ నెల 21వ తేదీ నాడు స్థానిక ఎంఈఓ కార్యాలయం ముందు ఒకరోజు దీక్షలు కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు. శానిటరీ వర్కర్స్ కు కనీస వేతనం అమలు చేయాలని, పి ఎస్ ఇ, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు, ఉద్యోగ భద్రత కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో శానిటరీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు లక్ష్మీదేవి, కార్యదర్శి నాగవేణి తదితరులు పాల్గొన్నారు.

## నడింపల్లి చెరువుకు గండి.. పరిశీలించిన అధికారులు

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండలంలోని నడింపల్లి చెరువుకు గండిపడటంతో ఇరిగేషన్ రెవెన్యూ అధికారులు అప్రమత్తమయ్యారు. ఇటీవల కురుస్తున్న వర్షాలకు భారీగా నీరు చేరుతుంది. గండి పడి వర్షపు నీరు బయటకు వెళ్తుండడంతో రైతులు భయ భ్రాంతులకు గురయ్యారు. పరిశీలించిన ఇరిగేషన్ రెవెన్యూ అధికారులను



నడింపల్లి చెరువుకు గండి పడిందన్న సమాచారం రావడంతో ఇరిగేషన్ డిఇ లక్ష్మీనారాయణ, జేఈ రమేష్, డిప్యూటీ తహసిల్దార్ రెడ్డి శేఖర్ లు పరిశీలించారు. తూము వద్ద లీకేజీలు కావడంతో కట్ట తెగే ప్రమాదం ఏమీ లేదని తెలుసుకున్నారు. గురువారం ఉదయం ఇసుక బస్తాల ద్వారా లీకేజీలను పూడ్చి వేస్తామని తెలిపారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారమే పల్లెపండుగ

**కుందుర్పి, మేజర్ న్యూస్ :** అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం పల్లె పండుగ అని పలువురు వ్యక్తులు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణాల అభివృద్ధి కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మూడవరోజు మండల పరిధిలోని బెస్తరపల్లి, తుమకుంట గ్రామాలలో పల్లె పండుగ వారోత్సవాలు ఆయా గ్రామ సర్పంచులు మమత ధనంజ య, రామాంజనేయులు అధ్యక్షతన బుధవారం జరిగింది. ఈ కార్య



క్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో హరికృష్ణ బాలాజీ, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సర్పంచ్ రాఘవేంద్రబాబు పాల్గొన్నారు. . ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు కవితాఓనాథ్, బసవరాజు ఉపాధిహామీ ఈసి శర్మాస్ వల్లి, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బంది, రైతులు గ్రామప్రజలు పాల్గొన్నారు.

## అనాథ అబ్బాయిని తీసుకెళ్లండి..



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** అనాథ బాలుడైన నిఖిల్ సాయి (2 నెలల 21 రోజులు) శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి శిశు గృహ నందు సంరక్షణ కొరకై ఉంచారని, బాలునికి సంబంధించి, తల్లిదండ్రులు లేదా రక్తసంబంధీకులు పైన కనబరిచిన అబ్బాయిని తీసు కొనుటకు తగిన ఆధారాలతో వస్తె బాలుని అప్పగిస్తామని జిల్లా మహిళా , శిశు సంక్షేమ సాధికారత అధికారిని బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. ప్రస్తుతం బాలుడు శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి శిశు గృహం నందు సంరక్షణ కొరకై ఉన్నాడని, జిల్లా శిశు సంక్షేమ శాఖ అధికారులను సంప్రదిం చాలని నేటినుండి 30 రోజుల్లోపు సంప్రదించవలెనని, లేనిచో పైన కనబరిచిన అబ్బాయిని బాలల సంక్షేమ సమితి అనంతపురం వారి ద్వారా అనాధగా ప్రకటించి దత్తత నియమ నిబంధనలు 2022,బాలల న్యాయ చట్టం 2015 ప్రకారం అర్హులైన, దత్తతకోరు తల్లిదండ్రులకు చట్టబద్ధంగా దత్తత ఇవ్వబడునని, తెలిపారు మరిన్ని వివరాలకు జిల్లా మహిళా , శిశు సంక్షేమం , సాధికారత అధికారిని శ్రీ సత్య సాయి జిల్లా పుట్టపర్తి వారిని సంప్రదించాలని కోరారు.

## నేడే పల్లె పండుగ వారోత్సవాలు

**– హాజరుకానున్న ఎమ్మెల్యే. పల్లె సింధూర రెడ్డి,మాజీ మంత్రి పల్లె**

నల్లమాడ, మేజర్ న్యూస్ :మండలం లోని నల్ల మాడ పంచాయతీలో జరుగుతున్న జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, పల్లె పండుగ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి హాజరుకానునున్నట్లు కన్వీనర్ మైలే శంకర్ తెలిపారు. గురువారం నల్లమాడలో పల్లె రఘునాథ్ రెడ్డి కాలనీ సినిమా హాల్ సీసీ రోడ్లు, కొండ్రవారిపల్లి, సోమగుట్టపల్లి పెద్ద కోట్లపల్లి, చిల్లగొ ర్లప ల్లి,ఎద్దుల వాండ్లపల్లి, ఎద్దులవాండ్లపల్లి తాండ , చెరువాండ్లపల్లి, కొత్తపల్లి , పేమనకుంటపల్లి, మరికొన్ని గ్రామాలు సీసీ రోడ్లు ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించినట్లు అందుకోసం అధి కారులు,నాయకులు, కార్యకర్తలు పాల్గొని ఈ కార్యక్రమాలు విజయవంతం చేయాలని ఆయనతోపాటు టిడిపి నాయకులు కోరారు.

## రెడ్డిపల్లి పంచాయతీలో పల్లె పండుగ



నల్లమాడ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వ హిస్తున్న పల్లె పండగ కార్యక్రమం లో భాగంగా బుధ వారం మం డలంలోని రెడ్డిపల్లి పంచాయతీలో సిమెంట్ రోడ్ నిర్మాణాలకు, భూమి పూజ కార్యక్రమం ఇంచార్జ్ ఎంపీడీవో రాబర్ట్ విల్సన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఉపాధి హామీ సిబ్బంది తెదేపా నాయకులు పాల్గొ న్నారు. ఈ సందర్భం గా ఎంపీడీవో మాట్లాడుతూ ప్రభుత్వం గ్రామీణ రహదారులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా నిధులు మంజూరు చేసిందని దీని ద్వారా గ్రామాల్లో మౌలిక వసతులు కల్పన కోసం రోడ్లు ఇతర సౌకర్యాలు కల్పించడం జరుగుతుందన్నారు. పల్లెల్లో ఈ రహదారులు ఏర్పాటు కావడం వలన శోభాయమానంగా మారతాయన్నారు. దీనివల్ల గ్రామాల్లో రోడ్లు ఏర్పాటు చేయడంతో అభివృద్ధికి చిహ్నంగా మారాయి అన్నారు.

## రోజంతా చిరుజల్లు..
# కారుతున్న పాత మిద్దెలు..

**– ఆందోళనలో ప్రజలు**

నల్లమాడ, మేజర్ న్యూస్ : తుఫాన్ కారణంగా కురుస్తున్న చిరు జల్లులకు రోడ్లు పాత మిద్దెలు జలమయ మైతున్నాయి. దీంతో పాత మిద్దెలలో నివాసాలు ఉంటున్న ప్రజలు భయాందోళ నకు గురవుతున్నారు. ఇళ్లలో ఉన్న వస్తువు లన్నీ తడిసి పోతు న్నాయని నల్లమాడ ఎస్సీకాలనీచెందిన మిద్దె నరసింహులు ఇంటిలో ఉన్న టీవీ, ఫ్రిడ్జ్, బియ్యం, ఇతర వస్తువులన్నీ తడిసిపోయి.



వినియోగానికి పనికి రాకుండా పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఓవైపు అధి కారులు పాత మిద్దెలలో ఉన్నవారు జాగ్రత్తగా ఉండాలని పిలుపునిస్తున్న వారికి తల దాచుకోవడం కోసం మరో చోటికి అవకాశం లేకపోవడం చేత అనేక ఇబ్బం దులు పడు తున్నట్లు పేర్కొంటున్నారు. దీంతో చిరుజల్లు బయటికి వెళ్లడానికి సైతం ప్రజలకు ఇబ్బంది కరంగా మారడం జరుగుతుం ది. పాత మిద్దెలు కారుతున్న వారిని గుర్తించి ప్రభుత్వం ఆర్థిక సాయం అందించాలని బాధితులు కోరుతున్నారు.

# తడిసిన పంటలను పరిశీలించిన వ్యవసాయ అధికారి



**నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :** తుఫాన్ కారణంగా మండలంలో వర్షాలు కురుస్తుండడంతో తడిసిపోతున్న పంటలను సైతం వ్యవసాయ అధికారి లోకేశ్వర్ రెడ్డి పరిశీలించి రైతులకు పలు సూచనలు చేశారు. బుధవారం మండలంలోని పి కొత్తపల్లి, ఎన్. పీ.కుంట, ధనియాని చెరువు గ్రామాలలో మండల వ్యవసాయ అధికారి పర్యటించి పంట పొలాలు ఏమై నా ఈ తుఫాన్ వల్ల పంట నష్టం ఏమైనా ఉందా అని పరిశీలిం చారు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు అక్కడక్కడ పంట కోత కోయని వేరుశనగ పొలాల్లో కాయల్లో మొలక రావడం గమనించా రు. ఇదే తుఫాన్ ప్రభావం మరో రెండు రోజులు కొనసాగితే పంట చేతికందని రైతాంగం తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందని తెలియజే శారు. ఇదివరకే మండలంలో కొంత మంది రైతులు పంట నూర్పిడి కోసం ఎదురుచూస్తున్న రైతులు కూడా ఈ తుఫాను ప్రభావంతో తీవ్రంగా నష్టపోవడం జరిగిందన్నారు. మండలంలో దాదాపు ఆరు వేల ఎకరాలు వేరుశనగ సాగులో ఉంటే ఇదివరకే 4000 ఎకరాలు పంట కోత రైతులకు అందినది. మిగిలిన 2000 ఎకరాల్లో ఈ తుఫాను ప్రభావం ఇలాగే కొన సాగితే పంట నష్టపో యే ప్రమాదం ఉందని తెలియజేశారు.ఇప్పటివరకు వరి, కంది, ఉలవ సాగు చేస్తున్న పొలాలకు తుఫాను ప్రభావం వల్ల నష్టపో యే ప్రమాదం ఏమీ లేదని తెలిపారు. ఉద్యాన పంటలకు సంబంధించి టమేటా, తీగజాతి కూరగా యలు మొదలగునవి మరో రెండు రోజులు ఇలాగే వర్షాలు కొన సాగితే బ్యాక్టీరియా, వైరస్ కుళ్ళు ఆశించి పంట తీవ్రంగా దెబ్బతినే అవకాశం ఉందని తెలిపారు. వర్షం ఆగేవరకు ఇలాంటి పంట కోత ప్రయోగాలు చేపట్టకూడదని సూచించారు.

# గ్రామాభివృద్ధి, సంక్షేమమే పల్లె పండుగ ధ్యేయం

**– ఎంపీడీఓ రఘునాథ్ గుప్త**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : గ్రామీణ ప్రాంతాలను అభివృద్ధి పథంలో నిలపడమే ప్రభుత్వ ముఖ్య ఉద్దేశమని ఎంపీడీవో రఘునాథ్ గుప్త అన్నారు. మండల పరిధిలోని ఎం.అగ్రహారం , మద్ది మడుగు పంచా యతీ లలో బుధవారం పల్లె పండుగ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా ఎంపీడీవో రఘునాథ్ గుప్త పాల్గొని పూజా కార్యక్రమాలు, టెంకాయలు కొట్టి ఇరు పంచాయతీలలో 15 లక్షల పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రఘునాథ్ గుప్త మాట్లాడుతూ కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ ఆదేశాలు మేరకు 2024–25 ఉపాధి హామీ పథకం అనుసంధానం తో కొత్తగా మంజూరైన సీసీ రోడ్లు, బీటీ రోడ్లు, మినీగోకులం, పశు వుల షెడ్లు, రైతుల పండ్ల పూటల పెంపకం, నీటికుంటలు, పంట కాలువ, పూడికతీత పనులు చేపట్టడం జరుగుతుందన్నారు. నూతనంగా చేపట్టబోయే పనులకు త్వరగా పనులు పూర్తి చేసేందుకు అధికారులు, స్థానిక ప్రజా ప్రతినిధులు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు చెవిటి చంద్రశేఖర్ రెడ్డి, ఉపాధి హామీ ఈసీ బాలునాయక్, టిఏలు గంగాధర్, అనసూయమ్మ, సచివాలయ కార్య దర్శి సురేఖ, సిబ్బంది ప్రత్యూష, ప్రశాంతి, ఎన్ఆర్జీఎస్ సిబ్బంది హిమాకర్ తో పాటు పలువురు పాల్గొన్నారు.

# తుఫాన్ తాకిడికి పంటపొలాల్లోనే మొలకెత్తుతున్న వేరుశనగ పంట

**– లబోదిబోమంటున్న వేరుశనగ రైతులు – ప్రభుత్వం ఆదుకోవాలి – రైతు పైలప్ప**



**మడకశిర, మేజర్ న్యూస్:** గత మూడు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపి లేని వర్షానికి నియోజకవర్గ వ్యాప్తంగా చేతికొచ్చిన వేరు శనగపంట పంటపొలాల్లోనే మొలకెత్తడం చూసి రైతులు అయోమయ స్థితిలో పడ్డారు. స్థానిక పట్టణంలోని శివాపురానికి చెందిన పైలప్ప అనే రైతు తన కు ఉన్న రెండు ఎకరాలలో వేరుశనగ పంట వేశారు. గత మూడు రోజుల నుంచి కురుస్తున్న వర్షానికి పొలంలోని వేరుశనగ పంట దెబ్బతిని పంటలో మొలకలు రావడంతో , అదేవిధంగా వేరుశనగ తీగ కూడా నల్లగా మారి పనికిరాకుండా పోయిందని రైతు పైలప్ప ఆవేదన వ్యక్తం చేశారు.. రైతన్నల పాలిట వరుణ దేవుడు శాపంగా తయారై వేదిస్తుండడం దురదృష్ట కరం గా పేర్కొనవచ్చు. నియోజకవర్గ వ్యాప్తంగా వేరుశనగ రైతులు పరిస్థితి ఇదే విధంగా ఉండడం చాలా దారుణం. ప్రతి సంవత్సరం రైతులు పంటల సాగుకు అప్పులు చేయడం, పంటలు సరిగా చేతికి రాకపోవడం, పంట చేతికొచ్చిన సమయంలో గిట్టుబాటు ధర దొరకకపోవడం రైతుల పాలిట శాపంగా తెలుపవచ్చు. అప్పు చేసి పంట వేసినప్పటికీ పంట నష్టం, మరోపక్క ప్రకృతి సహకరించక పోవడం దురదృష్టకరంగా పేర్కొనవచ్చు. ఈ ఏడాది ఖరీఫ్ లో కూడా నియోజకవర్గ రైతులు అష్ట కష్టాలుపడి వేరుశనగ పంట సాగు విస్తీర్ణం తగ్గినప్పటికీ , అరకొ రగా చేతకొచ్చిన వేరుశనగ పంట తొలగించే సమయానికి గత మూడు రోజులుగా తుఫాన్ కారణంగా వర్షం పడుతుం డడతో పంట పొలాల్లోనే వేరుశనగ పంట మొలకెత్తుతు తో నియోజకవర్గ అన్న దాతలు ఆందోళన చెందుతూ, ఆలోచనలో పడ్డారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఎక్కువ విస్తీర్ణంలో పత్తి, వేరుశెనగ,మిరప వంటి వాణిజ్య పంటలు పండిస్తున్నారు . ఈ అకాల వర్షాలకు రైతులకు నష్టం వాటిల్లడంతో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఏర్పడింది.

## వరిపైరుపై గడ్డిమందు పిచికారి



పామిడి, మేజర్ న్యూస్ : మండలంలోని కండ్లపల్లి గ్రామానికి చెందిన నల్లి లక్ష్మిదేవి సాగుచేస్తున్న వరిపై రుపై గుర్తుతెలియని దుండగులు గడ్డి మందు పిచికారి చేసిన సంఘటన ఆలస్యం గా వెలుగు చూసింది. స్థానికుల సమాచారం మేరకు... కండ్లపల్లి గ్రామానికి చెం దిన లక్ష్మిదేవి భర్త చితంబరరెడ్డి చనిపోయినప్పటికీ వృద్ధురాలైనా వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తోందన్నారు. ఇద్దరు కుమార్తెలకు వివాహాలు జర గడంతో ఒంటరిగానే ఉంటోందన్నారు. తనకున్న నాలుగు ఎకరాలలో సుమారు రూ. 2లక్షలు పెట్టుబడి పెట్టి వరిపంటను సాగుచేస్తోందన్నారు. పొట్టదశలో ఉన్న వరిపైరుపై మందు పిచికారి చేయడం బాధాకరమన్నారు. గతేడాది ఇలానే వరిపై రుపై పిచికారి చేశారన్నారు. పోలీసులు ప్రత్యేక చొరవతో గుర్తు తెలియని దుండగులను గుర్తించి కటినంగా శిక్షించాలని స్థానికులు కోరుతున్నారు. ఈ విషయంపై పోలీసులను అడుగగా తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదన్నారు.

# వాల్మీకి మహర్షి రాష్ట్రస్థాయి జయంత్యోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

## – జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్. వి



**అనంతపురం మేజర్ న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం వాల్మీకి జయంతి రాష్ట్ర పండుగగా ఈనెల 17న జరుపుకోవాలని ప్రకటించింది. మహర్షి వాల్మీకి రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల సంక్షేమం, చేనేత మరియు జౌలి శాఖ మంత్రివర్యులు శ్రీమతి ఎస్. సవిత గారు పాల్గొంటారు. రాష్ట్రస్థాయి వేడుకలు అక్టోబర్ 17వ తేదీ అనంతపురంలోని గుత్తి రోడ్డు మార్కెట్ యార్డ్ పక్కన ఉన్నటువంటి బల్లా కన్వెన్షన్ హాల్ నందు ఏర్పాట్ల ను మరియు పాతూరులోని పవర్ ఆఫీస్ దగ్గర ఉన్నటువంటి వాల్మీకి విగ్రహం సర్కిల్ నందు జరిగే ఏర్పాట్లను బుధవారం రాష్ట్ర సంచాలకులు, బిసి వెల్ఫేర్ / మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లికార్జున.ఎ, ఐఏఎస్ తో కలసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. వి,ఐ.ఏ.ఎస్ ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా బిసి వెల్ఫేర్ / మేనేజింగ్ డైరెక్టర్, జిల్లా కలెక్టర్ లు అధికారులకు సూచనలు, సలహాలను ఇవ్వడం జరిగింది. వాల్మీకి మహర్షి రాష్ట్రస్థాయి జయంతోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ మేనేజింగ్ డైరెక్టర్ బిసి –ఏ అడ్మినిస్ట్రేటివ్ సపోర్టింగ్ యూనిట్ ఉమాదేవి. జి, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఆర్డిఏ పిడి ఈశ్వరయ్య, అనంతపురం అర్బన్ తహసీల్దార్ హరికుమార్, జిల్లా పరిషత్ సీఈవో వెంకట సుబ్బయ్య, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పు డైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

# జడి వానలోనూ కొనసాగిన పల్లె పండుగ కార్యక్రమం..

- ఎమ్మెల్యే పరిటాల సునీత రాకతో.. తరలివచ్చిన మేడాపురం వాసులు...
- ఓ వైపు అభివృద్ధి కార్యక్రమాలు.. మరోవైపు సమస్యలు తెలుసుకుంటూ సాగిన కార్యక్రమం..



**రామగిరి మేజర్ న్యూస్:** ఓ వైపు జడి వాన కురుస్తున్నా.. ఇంకో వైపు గ్రామం మొత్తం తరలివచ్చి పల్లె పండుగ కార్యక్రమంలో పాల్గొన్న దృశ్యాలు చెన్నేకొత్తపల్లి మండలం మేడాపురం గ్రామంలో కనిపించింది. ఎన్డీఏ ప్రభుత్వం చేపట్టిన పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత బుధవారం మేడాపురం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్నారు. బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురుస్తున్నప్పటికీ పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమం ముందే నిర్ణయించడం.. గ్రామస్థులు వేచి ఉండటంతో ఎమ్మెల్యే సునీత వర్షం వస్తున్నా లెక్క చేయకుండా పల్లె పండుగలో పాల్గొన్నారు. మేడాపురం పంచాయతీ కేంద్రంలో 60లక్షలతో నిర్మిస్తున్న సిసి రోడ్లకు భూమిపూజ చేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఓవైపు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేస్తూనే.. ఇంకో వైపు ప్రజా సమస్యల్ని అడిగి తెలుసుకున్నారు. గ్రామస్థులంతా వర్షంలో గొడుగులతో వచ్చి.. ఎమ్మెల్యే సునీత దృష్టికి తమ సమస్యలు తీసుకొచ్చారు. ఇళ్ల స్థలాలు, పింఛన్లు, రేషన్ కార్డులు వంటివి ఎక్కువగా ఎమ్మెల్యేని అడిగారు. గత ప్రభుత్వంలో అర్హత ఉన్నా.. పింఛన్లు, రేషన్ కార్డులు తొలిగించారని వాపోయారు. ప్రతి ఒ?క్కరితో సమస్యలు తెలుసుకున్న అనంతరం ఆమె మాట్లాడుతూ అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ ఇంటి పట్టాలు, రేషన్ కార్డులు, పింఛన్లు అందిస్తామన్నారు. గ్రామంలో 60లక్షలతో సీసీరోడ్లు నిర్మిస్తున్నామని.. త్వరంలో గ్రామంలో ఉన్న సమస్యలన్నీ పరిష్కరిస్తామన్నారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గానికి 25కోట్ల రూపాయలు నిధులు వచ్చాయని.. ఈ పనులన్నీ పూర్తైన తర్వాత మరిన్ని నిధులు తీసుకొస్తామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చొరవతోనే ఈ అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయన్నారు. రానున్న రోజుల్లో తాము ఎన్నికల ముందు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తామని సునీత స్పష్టం చేశారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కొత్తచెరువు, కళ్యాణదుర్గం,
కంబదూరు, బ్రహ్మసముద్రం, గుంతకల్లు
రూరల్, విడపనకల్లు, వజ్రకరూరు,
అమరాపురం, రొళ్ల, గుడిబండ, అగళి,
రాయదుర్గం రూరల్, బొమ్మనహాల్,
గుమ్మగట్ట, నార్పల, పెనుకొండ ఇన్ చార్జ్,
పెనుకొండ టౌన్, పెనుకొండ రూరల్,
చెన్నెకొత్తపల్లి,

# పల్లె ప్రగతి కోసమే పల్లె పండుగ కార్యక్రమాలు : ఎమ్మెల్యే శ్రావణి

## – గ్రామాల అభివృద్ధి చంద్రబాబుతోనే లక్ష్యం : ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**గార్లదిన్నె మేజర్ న్యూస్ :** పల్లెలలో అభివృద్ధిని అకాంక్షిస్తు గ్రామీణ ప్రాంతాః ప్రగతి కోసమే పల్లె పండగ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని ఎమ్మెల్యే బండారు శ్రావణి పేర్కొన్నారు . అనంతరం మండలం, పరిధిలోని యం.కొత్తపల్లి గ్రామంలో "పల్లె పండుగ" కార్యక్రమంలో భాగంగా ఎనర్జీ ఎస్ కింద 49.50 లక్షల రూపాయల ఖర్చుతో సి.సి రోడ్ల నిర్మాణానికి సంబంధించిన స్థిలాఫలకాన్ని అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబిక లక్ష్మీనారాయణ , శింగనమల నియోజకవర్గం శాసన సభ్యురాలు బండారు శ్రావణి శ్రీ ఆవిష్కరించి రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. గ్రామాలలో తాగునీరు విద్యుత్తు, రహదారులు డ్రైనేజ్ కలవలు వంటి కనీస మౌలిక సదుపాయాలు కూడా ఉడుకోకపోవడంతో గ్రామాలలో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొన్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం వచ్చి నాలుగు నెలల వ్యవధిలోనే అభివృద్ధి పరుగులు పెడుతుందన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామాన్ని అభివృద్ధి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతగానో కృషి చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ ముంటిమడుగు శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి గాండ్ల విశాలాక్షి, ఎమ్మార్వో ఈరమ్మ, ఎంపీడీవో యోగానంద రెడ్డి, మండల స్పెషల్ అధికారి శ్రీనివాస్ నాయక్, మండల ఇంజనీరు శ్రీనివాసులు, గేట్ కృష్ణారెడ్డి మండల కన్వీనర్ పాండు, సిరివరం ఎంపీటీసీ సురేందర్ రెడ్డి , బాలకృష్ణ, ఇల్లూరు సుంకా , ముండిమడుగు గంగాధర్ సర్పంచ్ రాధిక , పంచాయతీ సెక్రెటరీ లు మహేశ్వర్ రెడ్డి , రామాంజనేయులు,సచివాలయం ఇంజనీర్ జగదీష్ , నాయకులు ప్రజలు అధికారులు పాల్గొన్నారు.

# పోలీసులకు సిపిఆర్‌పై అవగాహన

## – అవగాహన కల్పించిన వైద్యాధికారులను అభినందించిన జిల్లా ఎస్పీ

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశాల మేరకు పోలీసు సిబ్బందికి స్థానిక పోలీస్ కాన్ఫరెన్స్ హాలులో సి.పి.ఆర్‌పై అవగాహన చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సర్వజన ఆసుపత్రి డిప్యూటీ సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్రమణ్యం, అసోసియేట్ ప్రొఫెషర్ డాక్టర్ భూషణ్, అసిస్టెంట్ ప్రొఫెసర్లు డాక్టర్ నాగరాజు, డాక్టర్ సౌజన్య మరియు జిల్లా పోలీస్ యూనిట్ ఆసుపత్రి డాక్టర్ వెంకటేశ్వర ప్రసాద్ లు పాల్గొని సి.పి.ఆర్ పై అవగాహన కల్పించారు. విధుల్లో ఉన్నప్పుడు పోలీసు సిబ్బందికే కాకుండా ప్రజలకు సైతం ఒక్కోసారి గుండె పోటు వచ్చి గుండె, ఊపిరితిత్తులు పని చేయకుండా ఆగిపోయే ప్రమాదం ఉంటుంది. అలాంటి సమయాలలో సిపిఆర్ పద్ధతి ద్వారా మళ్లీ ఈ అవయవాలు పని చేసేలా డెమో నిర్వహించారు. గుండెపోటు వచ్చిందని గుర్తించిన వెంటనే సదరు వ్యక్తి ఛాతిపై రెండు చేతులు ఉపయోగించి ప్రాణాలు ఎలా నిలపవచ్చో అవగాహన చేశారు. సి.పి.ఆర్ పట్ల పోలీసు సిబ్బందికి అవగాహన కల్పించిన వైద్యాధికారులను జిల్లా ఎస్పీ పి.జగదీష్ అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఆర్ ఎస్ ఐ లు రమేష్ నాయక్, మగ్బుల్, ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.





# నర్సింగ్ అసోసియేషన్ ఎన్నికలకు 21 నామినేషన్లు

**– అట్టహాసంగా సాగిన నామినేషన్ల పర్వం**

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జిల్లా నర్సింగ్ అసోసియేషన్ కార్యవర్గం ఎన్నికకు సంబంధించి బుధవారం నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఎన్నికల నామినేషన్ ప్రక్రియ అట్టహాసంగా కొనసాగింది. ఈ సందర్భంగా తొమ్మిది ప్రధాన అంశాలకు సంబంధించి ఎన్నిక జరగనుండగా వాటికి సంబంధించి 21 నామినేషన్లు అందాయని ఎన్నికల అధికారి చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు నామినేషన్లను స్వీకరించారు. 17వ తేదీన నామినేషన్ల పరిశీలన, 18న ఉపసంహరణకు అవకాశం కల్పించారు. 23వ తేదీన నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యాలయంలో ఎన్నికలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేసినట్లు ఆయన తెలియజేశారు. గతంలో ప్రకటించిన విధంగా ట్రైనింగ్ కళాశాలను కాకుండా ప్రత్యేకంగా ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ ను కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా ఒక అధ్యక్ష, ఒక ఉపాధ్యక్ష, ఒక ప్రధాన కార్యదర్శి, ఒక ట్రెజరర్, తో పాటు ఐదు మంది ఈసీ మెంబర్లను ఎంపికను చేసేందుకు ఎన్నికలలో నిర్వహించనున్నట్లు ఆయన తెలియజేశారు. వీటికి సంబంధించి మొత్తం 21 నామినేషన్లు అందాయని తెలిపారు. వాటిలో అధ్యక్ష పదవికి మూడు, ఉపాధ్యక్ష పదవికి నాలుగు, కార్యదర్శి పదవికి మూడు, ట్రెజరర్ పదవికి నాలుగు, ఈసీ మెంబర్లకు 7 నామినేషన్లు



అందాయన్నారు. అధ్యక్ష పదవికి కే చాముండేశ్వరి, సి పద్మజ, ఆర్.బి పద్మావతి దేవి, ఉపాధ్యక్షులకు బీ సుజాత, సి మహాలక్ష్మి, భానులత, జలజాక్షి, ట్రెజరర్ పదవికి కేసంధ్య అరుణమ్మ, ఎం నాగమణి, జి దీప, విసోలియా, ప్రధాన కార్యదర్శి కి జి సుజాత, పిలత, పి లక్ష్మి, ఈసీ మెంబర్లుగా కే అరుణ, సి నాగమణి, శ్రీదేవి, నారాయణస్వామి, ఆదిత్య దేవి, అలివేలి బాయి, సునీత లు నామినేషన్లు వేశారని తెలిపారు. ఈనెల 23వ తేదీన నగరంలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్ లో ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికల పోలింగ్ జరుగుతుందన్నారు. పోలింగ్ ముగిసిన వెంటనే ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన ఫలితాలను విడుదల చేయడం జరుగుతుందన్నారు. అనంతపురం జిల్లా వ్యాప్తంగా 246 మంది ఓటర్లు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

# భారీ వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండండి

**– అధికారులకు దిశానిర్దేశం చేసిన ఆర్డీవో సన్యాసి శర్మ**

**అమడగూరు,మేజర్ న్యూస్ :** తుఫాన్ కారణంగా భారీ వర్షాలు కురుస్తుండడంతో అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని కదిరి ఆర్డీవో సన్యాసిశర్మ మండలస్థాయి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్డీవో సన్యాసిశర్మ అమడగూరు మండలం లో కురుస్తున్న వర్షాలపై మండల స్థాయి అధికారులతో స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సన్యాసిశర్మ మాట్లాడుతూ గత మూడు రోజులుగా జిల్లా వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాలపై అధికారులు ఎప్పటికప్పుడు అప్ర మత్తంగా ఉండాలని ఆయన సూచించారు. మండల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వర్షాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడ ప్రాణాష్టం, ఆస్తినష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. వాతావరణ శాఖ సూచనల మేరకు గత రెండు రోజులపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల్లో భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలియజేసిందని అందుకు తగ్గట్టుగా మండలంలో అన్ని శాఖల అధికారులు సమన్వ యంతో కృషిచేసి వర్షాలపై అప్రమత్తంగా ఉండేందుకు ప్రజలకు తగిన సూచనలు, సలహాలు, ముందస్తు సహాయ సహకారాలు అందించాలని అధికారులకు ఆర్డీవో స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అనంతరం మండల పరిధిలోని పేరంవాండ్లపల్లి గంగరాజు



చెరువు ఇటీవల కురిసిన వర్షాలకు పూర్తిగా నిండిపోయి మరవ పోతున్న సందర్భంగా అధికా రులతో కలిసి ఆర్డీవో పరిశీలించారు. ఈ సందర్భంగా పేరంవాండ్లపల్లి చెరువు పూర్తిగా నిండడంతో లోతట్టు ప్రాంతాల పరిస్థితి పై అధికారులను అప్రమత్తం చేసి పేరం వాండ్లపల్లి చెరువు వరద పై ఎప్పటి కప్పుడు నిఘా ఉంచి చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రామ్ నాథ్ రెడ్డి, ఎంపీడీవో మునెప్ప, డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి, ఆర్ఐ ఈశ్వరయ్య, రెవెన్యూ సిబ్బంది, మండల స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జయమంగళి నది పరవళ్ళు.. పరిగి చెరువుకు వరద నీరు

**పరిగి మేజర్ న్యూస్ :** తుఫాను ప్రభావితం మూలంగా కర్ణాటకలోని తుముకూరు, కొరటకెరే ప్రాంతంలో కురిసిన వర్షాలకు జయమంగళి నది పరవళ్ళు తొక్కింది. 80 కిలోమీటర్లు పొడవు ఉన్న జయమంగళి వరద నీరు పరిగి చెరువుకు భారీగా చేరుకుంది. మంగళవారం మొదలైన నదీ ప్రవాహం బుధవారం మరింత ఉధృతంగా ప్రవహించడం తో పరిగి చెరువు వరద నీటితో జలకళలాడు తుంది. జయమంగళి నది డైవర్షన్ కెనాల్ ద్వారా పరిగి చెరువుకు భారీ ఎత్తున వరద నీరు చేరింది. పరిగి చెరువుకు పూర్తిస్థాయిలో వరద నీరు చేరిన తర్వాత పాయకట్టు గేట్లు ఎత్తివేసి వరద నీరు కిందికి వదలాలని స్థానికులు



అధికారులను కోరారు. వరద ప్రవాహం విషయం తెలుసుకున్న ఆర్డీవో ఆనందకుమార్ స్థానిక తహసిల్దార్ హసీనా సుల్తానా, ఎస్సై రంగడుతో కలిసి వరద ప్రవాహాన్ని సమీక్షించారు. ప్రమాద పరిస్థితులు ఉన్న ప్రాంతాలలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రాణ నష్టం జరుపుకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులను సూచించారు. స్థానిక రైతులు వెంకటరామిరెడ్డి కొండూరు నవీన్ ఆర్డీవో తో మాట్లాడుతూ ప్రవహిస్తున్న వరద నీటిని పరిగి చెరువుకు పూర్తిస్థాయిలో ఆటంకాలు లేకుండా మళ్లించాలని కోరారు, అదేవిధంగా చెరువు పూర్తిస్థాయిలో నిండితే పలకల మరువ మరమ్మతుల్లో ఉందని వెంటనే మరమ్మత్తు చేయించాలని కోరారు, అందుకు స్పందించిన ఆర్డీఓ సంబంధిత అధికారులకు సూచనలు ఇస్తానని హామీ ఇచ్చారు. పలకల మరువ వద్ద ఏర్పడిన గండ్లు పూడ్చడానికి రైతులు స్వంత ఖర్చులతో సంసిద్ధమవుతున్నట్లు తెలిపారు, అధికారులు సహకరించాలని వారు కోరారు.

# తుంగభద్ర, హంద్రీనీవాల నుండి పూర్తిస్థాయిలో నీరు అందించేందుకు చర్యలు తీసుకోవాలి

**– రాష్ట్ర నీటిపారుదల శాఖామంత్రికి సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ విజ్ఞప్తి**

అనంతపురము రూరల్‌మేజర్ న్యూస్ : తుంగభద్ర హైలెవల్ కెనాల్ లైనింగ్ పనులు పూర్తి చేసేందుకు, హంద్రీ-నీవా కెనాలను వెడల్పు చేసి నీటి ప్రవహాన్ని సామర్థ్యాన్ని, పూర్తిస్థాయిలో నీరందించేందుకు తగు చర్యలు చేపట్టాలని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల



రామానాయుడుకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ బుధవారం అమరావతిలో వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా కె.రామకృష్ణ మంత్రితో మాట్లాడుతూ తుంగభద్ర డ్యాంలో సమృద్ధిగా నీళ్లున్నాయని, ఇప్పటివరకు 32 టీఎంసిల నీళ్లు రావాల్సి ఉండగా, 13 టీఎంసిలు మాత్రమే విడుదలయ్యాయన్నారు. తుంగభద్ర బోర్డు అధికారులు మరిన్ని నీళ్లు విడుదలకు సిద్ధంగా ఉన్నప్పటికీ, తుంగభద్ర హైలెవల్ కెనాల్ లైనింగ్ పనులు పూర్తి కాకపోవడంతో నీరు వచ్చే పరిస్థితి లేదన్నారు. ఇప్పటికే అనంతపురం జిల్లాలో రిజర్వాయర్లు, చెరువులు ఖాళీగా ఉన్నాయన్నాయని వివరించారు. 4 వేల క్యూసెక్కుల నీటిని హెచ్ఎల్సీ ద్వారా సరఫరా చేసేందుకు అధికారులు సిద్ధంగా ఉన్నప్పటికీ, కాలువ లైనింగ్ పూర్తికానందువల్ల 1800 క్యూసెక్కుల మాత్రమే సరఫరా జరిగిందన్నారు. గత అనేక దశాబ్దాలుగా ఈ సమస్య పరిష్కారం కోసం ప్రభుత్వాలు దృష్టి సాధించలేదన్నారు. ఈ బడ్జెట్లో పూర్తిస్థాయి నిధులు కేటాయించి కాలువ లైనింగ్ పనులు పూర్తిచేసి, పూర్తిస్థాయిలో నీటి విడుదల చేసేందుకు తగు చర్యలు చేపట్టాలని మంత్రిని కోరారు. త్వరలో ప్రవేశపెట్టే బడ్జెట్లోనైనా తగు నిధులు కేటాయించి, హంద్రీ-నీవా కెనాల్ ను రెండింతలు చేసి పూర్తిస్థాయిలో నీరు విడుదల చేసేందుకు తక్షణ చర్యలు మంత్రిని రామకృష్ణ కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ ప్రతినిధి బృంద సభ్యులు పాల్గొన్నారు.

# కదిరిలో భారీ వర్షం..

**– లోతట్టు ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచన**

**– కదిరి పట్టణ సమీపంలోని చెరువులను పరిశీలించిన అధికారులు**

**– భారీ వర్షంతో ఇళ్లకే పరిమితమైన ప్రజలు**

కదిరి, మేజర్‌న్యూస్ : అల్పపీడనం ప్రభావంతో కదిరి పట్టణంలోని బుధవారం ఉదయం నుండి రోజంతా వర్షం కురిసింది. ఉదయం నుండి ఎడతెరపి లేకుండా వర్షం పడుతుం డడంతో ప్రజలెవరూ ఇళ్లనుండి బయటకు వచ్చే సాహసం చేయలేదు. సాయంత్రం నుండి భారీ వర్షం కురవడం జరిగింది. గురువారం సైతం భారీ వర్షం కురుస్తుందని వాతావరణ శాఖ, ఉన్నతాధికారులు చెప్పడంతో అధికారులు సైతం అప్రమత్తమై చేపట్టాల్సిన సహాయక చర్యలలో నిమగ్నమయ్యారు. గతంలో భారీ వర్షం కారణంగా కదిరి పట్టణంలో వరదలు సంభవించడం జరిగిందని, ప్రస్తుతం భారీ వర్షం వస్తే తీసుకోవాల్సిన చర్యలలో భాగంగా ఎంపీడీఓ పోలప్ప, తహశీల్దార్ మురళీకృష్ణ, ఇరిగేషన్ ఏఈ మహేష్‌లు బుధవారం ఉదయం దేవరచెరువు మరువ ప్రాంతాన్ని పరిశీలించి, చెరువులో నీటి నిల్వను అంచనా వేశారు. అలాగే కదిరి చుట్టు ప్రక్కల ఉన్న చెరువు పరిశీలించినట్లు అధికారులు తెలిపారు. కదిరి పట్టణంలోని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇప్పటికే తహశీల్దార్ కార్యాలయంలో కంట్రోల్ రూంను కూడా ఏర్పాటుచేయగా, వరద సంభవిస్తే వెంటనే సహాయక చర్యలు చేపడుతామని అధికారులు తెలిపారు. కాగా భారీ వర్షం కారణంగా కదిరి పట్టణంలో ప్రజలెవరూ రోడ్లపైకి రాకపోవడం జరిగింది. అలాగే కదిరి నియోజకవర్గంలో సైతం భారీ వర్షంకురుస్తుడడంతో రైతులు సాగు చేసిన వేరుశనగ, వాణిజ్య పంటలకు తీవ్రనష్టం జరిగింది. గురువారం సైతం భారీ వర్షం పడుతుందని, ప్రజలంతా అప్రమత్తంగా ఉండాలని అధికారులు తెలిపారు.

# పెద్దమట్లగొంది గ్రామంలో పల్లె పండుగ వారోత్సవ కార్యక్రమం..

**శింగనమల, మేజర్ న్యూస్ :** శింగనమల మండలంలోని పెద్దమట్లగొంది గ్రామంలో పల్లె పండుగ పంచాయతీ వారోత్సవాలను మండల అధికారులు,గ్రామస్థులు,టిడిపి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. సర్పంచ్ పార్వపల్లె గాండ్ల రమేష్, ఎంపీడీఓ నిర్మలా కుమారి,ఏపీఓ శ్రీదేవి, సెక్రెటరీ శ్రీనాథ్ ఆధ్వర్యంలో భూమిపూజ నిర్వహించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్,శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ ఆదేశాల మేరకు మట్లగొంది గ్రామంలో 10 లక్షల రూపాయల సిమెంట్ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో గ్రామాల అభివృద్ధి కుంటుపడిందని తెలియజేశారు.టిడిపి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం రాష్ట్రంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చేస్తున్నట్లు తెలియజేశారు.పల్లె పండుగ, పంచాయతీ వారోత్సవాల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలియజేశారు.ఈ



కార్యక్రమంలో టిడిపి నాయకులు అనిల్ కుమార్ యాదవ్, ఆదిరెడ్డి, ఆంజనేయులు, ఆది నారాయణ, సురేంద్ర యాదవ్ , చిన్న పుల్లయ్య, దండు రమణయ్య, గురుమూర్తి వీరాంజనేయులు,బాల నారా యణ స్వామి, ప్రసాద్ ,టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అత్యాచార బాధితులకు జీవన భృతి, ఆర్థిక సాయాన్ని అందించండి : సిపిఎం



**పుట్టపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలంలో అత్యాచారానికి గురైన అత్తా కోడలు కుటుంబానికి జీవన భృతి ,ఆర్థిక సాయం వెంటనే అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఇంతి యాజ్ పేర్కొన్నారు. బాధితులకు జరిగిన అన్యాయాన్ని పోలీసులు, ప్రభుత్వ అధికారులు స్పందించి నిందితులను పట్టుకున్నారని, వారికి శిక్షలు వేయడానికి ప్రత్యేక కోర్టు కోసం విజ్ఞప్తి చేయడం హర్షించదగ్గ విషయమే అయినా అత్యాచారానికి గురి అయిన కుటుంబాన్ని ఆదుకోవడం మన ప్రథమ కర్తవ్యమని ఆయన గుర్తు చేశారు. అత్యాచార బాధిత కుటుంబంలో ఒకరు బాలింత అని వారికి జీవించడానికి ఏ రకమైన ఆధారాలు లేవని ప్రభుత్వ ఆసుపత్రి నుండి బయటికి రాగానే వారు ఎక్కడికి వెళ్లాలి ,ఎలా బతకాలని వారి పరిస్థితి అమన్య గోచరంగా తయారైందని తెలిపారు. కావున తక్షణం ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం కింద, వారికి కొంత సొమ్మును అందజేయాలని, అదేవిధంగా లేబర్ యాక్ట్ ప్రకారం అధికారులు వెంటనే స్పందించకపోవడంతో అధికారులపైన చర్యలు తీసుకోవాలని, ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన వలస కూలీలను మైగ్రేషన్ యాక్ట్ క్రింద వారి పేర్లు నమోదు చేశారో లేదో తెలుసు కోవాలని, అలాకానిపక్షంలో యాజమాన్యం మీద ,లేబర్ అధికారుల మీద, చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఒక అడివిలో కార్మికులు జీవించడానికి సరైన వసతులు కల్పించకపోవడం పట్ల ఫ్యాక్టరీ యాజమాన్యం, ఇన్స్పెక్టర్ మీద చర్యలు తీసుకోవాలని, వారికి ఈ యస్ ఐ, కూడా లేదని, పీ ఎఫ్ కూడా వర్తింప చేయలేదని, కావున వెంటనే ఫ్యాక్టరీ అనుముతులను పరిశీలించి దానిని బ్లాక్ లిస్టులో పెట్టాలని సూచించారు. సిపిఎం పార్టీ ప్రధానంగా వారికి తక్షణ జీవనభృతి , ఆర్థిక సహాయాన్ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తుందని తెలిపారు. అంతేకాక వారికి మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

# మంత్రి సత్యకుమార్ సభను విజయవంతం చేయండి

### – ఎంపీపీ ఆది నారాయణ యాదవ్



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్ర మంలో భాగంగా ఈనెల 18న రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిర్వహించే పల్లె పండుగ కార్యక్రమానికి కూటమి పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు అభిమానులు ప్రజలు భారీ ఎత్తున తరలి రావాలని ఎంపీపీ ఆది నారాయణ యాదవ్ కోరారు. రాష్ట్ర ప్రభుత్వ సహకారము సూచనలు, జాతీయ స్థాయిలో తనుకున్న పరిచయాలు, సత్సంబంధాలతో ఢిల్లీ స్థాయిలో ధర్మవరం నియోజక వర్గం అభివృద్ధికి మంత్రి సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని, అందులో భాగంగా నియోజకవర్గ వ్యాప్తంగా కుల వృత్తిపై ఆధారపడి దుర్భర జీవనం సాగిస్తున్న వేలాది చేనేతల సామాజిక సమగ్ర అభివృద్ధి, ఆర్థిక పురోభివృద్ధికి, వారి వృత్తిలో వారు మరింత నైపుణ్యం సాధించడానికి ప్రత్యేక శిక్షణలు, అందించడం, వారు తయారు చేసిన ఉత్పత్తుల నాణ్యత పెంచి జాతీయ అంతర్జా తీయ స్థాయిలో గుర్తింపు పొందడానికి, సుమారు 30 కోట్ల రూపాయల వ్యయంతో ప్రత్యేక క్లస్టర్ కార్య క్రమాన్ని రూపొందించి మంజూరు చేయించా రన్నారు. చేనేతలతో పాటు నియోజకవర్గంలోని అన్ని సామాజిక వర్గాల సమగ్ర అభివృద్ధికి, ప్రజల సమస్యలు పరిష్కారానికి, అన్ని గ్రామాలలో మౌలిక వసతుల కల్పన అభివృద్ధి కోసం దృఢమైన సంకల్పంతో సత్యకుమార్ యాదవ్ కృషి చేస్తున్నారని, రానున్న రోజులలో ధర్మవరం నియోజక వర్గం అభి వృద్ధిలో రాష్ట్రంలోని ప్రథమ స్థానం సాధించడానికి మంత్రికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి ,ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రజలతో సత్సంబంధాలు కొనసాగించడానికి ప్రత్యేక కార్యాలయం సైతం ఏర్పాటు చేశారన్నారు. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం కృషి చేస్తున్న సత్య కుమార్ యాదవ్ కు అండగా నిలుద్దాం అన్నారు. మండల కేంద్రంలో శు క్రవారం నిర్వహించి పల్లె పండుగ కార్యక్రమానికి భారీ ఎత్తున తరలివచ్చి సభను విజయవంతం చేయాలని కోరారు. అనంతరం జోరు వాన కురుస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని గుంజేపల్లి, గుడ్డంపల్లి తండా, మంగళ మడక, రామస్వామి నాయక్ తండా, పడరాళ్లపల్లిలో నిర్వహించిన పల్లి పండుగ కార్యక్రమంలో సుమారు 27 లక్షల రూపాయలతో చేప ట్టిన అభివృద్ధి పనులను ప్రారంభించారు.

# జిల్లా ప్రజల సాగు,తాగునీటి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం డిమాండ్

### – ఉరవకొండకు చేరిన సిపిఎం బస్సు యాత్ర




ఉరవకొండ, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లాకు తాగు సాగునీరు అందించే ప్రాజెక్టులకు అవసరమైన బడ్జెట్ కేటాయించకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం ప్రదర్శించడం దుర్మార్గమని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, జిల్లా కార్యదర్శి కామ్రేడ్ రాంభూపాల్ విమర్శించారు. బుధవారం ఉరవకొండకు చేరిన సిపిఎం బస్సు యాత్రలో సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్ మాట్లాడారు. సాగునీటి, తాగునీటి సమస్యలు పరిష్కరించాలని సిపిఎం ఆధ్వర్యంలో బస్సు యాత్ర చేపట్టినట్లు తెలిపారు. హెచ్ ఎల్ సి, హంద్రీనీవా కాలువల ఆధునీకరణ పనులు చేపట్టి జిల్లాలోని ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వ సాయం అందించాలని, బాధిత రైతులను అన్ని విధాల ఆదుకోవాలని సిపిఎం ఆధ్వర్యంలో బస్సు యాత్రకు శ్రీకారం చుట్టినట్లు తెలిపారు. అదేవిధంగా శ్రీ రామిరెడ్డి తాగునీటి సరఫరా కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. ఈ నెల 15వ తేదీ బొమ్మనహాళ్ మండలం గుంతకల్లు నుంచి ప్రారంభమైన బస్సు యాత్ర 23 మండలాల మీదుగా కొనసాగుతుందన్నారు. ఈ నెల 21న అనంతపురం కలెక్టరేట్ కు బస్సు యాత్ర చేరుతుందని, అక్కడ పెద్ద ఎత్తున సిపిఎం ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించ తలపెట్టినట్లు రాంభూపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి రంగయ్య, జిల్లా కమిటీ సభ్యులు కృష్ణమూర్తి, రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి, ఉరవకొండ ప్రాంతీయ కార్యదర్శి రంగారెడ్డి, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎన్. మధుసూదన్, రైతు సంఘం నాయకులు జ్ఞానమూర్తి, సిఐటియు నాయకురాలు నాగవేణి, రామాంజనేయులు నాయక్, వీరాంజనేయులు, ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

# అదుపుతప్పి ఐచర్ వాహనం బోల్తా..



మడకశిర మేజర్ న్యూస్: పి,బాడిగెర, హల్లికేరే,గ్రామాల మధ్య,గల జాతీయ రహదారి మలుపు వద్ద,కర్ణాటక, ప్రాంతమైన,పావగడ,నుండి, శిరా,వైపు,ఎరువుల లోడుతో, వెళ్తున్న ఐచర్ వాహనం. అదుపుతప్పి,బోల్తా,పడింది.

# గృహప్రవేశానికి హాజరైన కొనుదుల రమేష్ రెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్ : తాడిపత్రి పట్టణ పరిధిలోని ఓం శాంతినగర్ లో నూతన గృహప్రవేశానికి వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుగుల రమేష్ రెడ్డి బుధవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

# రైలు కిందపడి వ్యక్తి మృతి



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగర పరిధిలోని నేషనల్ పార్క్ సమీపంలో రైల్వే ట్రాక్‌పై నగర శివారులోని నారాయణపురంకు చెందిన నారాయణ (33) అనే వ్యక్తి రైలు కింద పడి మృతి చెందిన సంఘటన బుధవారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గమనించిన సనికులు రైల్వే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి చేరుకొని రైల్వే పోలీసులు విచారణ చేపట్టారు. మృతి వివరాలు తెలుసుకున్న అనంతరం మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని మార్చురీకి తరలించారు. సంఘటనకు సంబంధించి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఆహారాన్ని వృథా కానివ్వకండి

### – సాయి ట్రస్ట్ చైర్మన్ ప్రెసిడెంట్ విజయ సాయికుమార్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రపంచ ఆహార దినోత్సవం పురస్కరించుకొని సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వివిధ ప్రాంతాల్లో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు విజయ సాయికుమార్‌లి మాట్లాడుతూ ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సమస్యలలో ఆహార సమస్య ముఖ్యంగా ఉందని ఆహార పదార్థాలను వృథా చేయకూడదని ఆయన తెలిపారు. మన శరీరం అన్నంతో కూడినదని అందుకే అన్నమయ్య శరీరం అంటారని ఈ అన్నాన్ని మనకు తల్లి అందించగా తల్లికి రైతు పండించి అందిస్తారని అటువంటి రైతు పంట పండించాలంటే భూమి సారవంతంగా ఉండాలని ప్రకృతిని కాపాడుకోవాలని లేదంటే భవిష్యత్ తరాల మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఆయన అన్నారు . గుప్పెడు మెతుకులు దొరికితే ఆకలి తీరుతుందని ఎంతోమంది పేదలు అర్ధాలతో ఆకలితో జీవనం కొనసాగిస్తున్నారని 2003 సంవత్సరం తాము మొదలుపెట్టిన అన్నదాన ఉద్యమం ఎంతో మందికి స్ఫూర్తిని కలిగించి ఈరోజు అనంతపురంలో చాలా చోట్ల ఈ అన్నదాన కార్యక్రమం జరుగుతోందని అన్నారు. వృధా చేయకుండా ఏదైనా లో ఫంక్షన్స్ లో ఆహారం మిగితే తమ నెంబర్ 8712345520 నెంబర్ కు ఫోన్ చేయవచ్చునని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ సభ్యులు రాఘవేంద్ర నారాయణ వైద్య విద్యార్థి విగ్నేష్ తదితరులు పాల్గొన్నారు .

# ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్ధిదారులు మంగళ, శుక్రవారం సంప్రదించండి

### – ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కెఎస్ఎస్ వెంకటేశ్వరరావు

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ఎన్టీఆర్ పెన్షన్ భరోసా లబ్ధిదారులు ప్రతి మంగళవారం, శుక్రవారం మధ్యాహ్నం రెండు గంటల నుంచి నాలుగు గంటల సమయంలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో సంప్రదించాలని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు తెలిపారు. ఎన్టీఆర్ పెన్షన్ పథకం కు సంబంధించి 15 వేల పెన్షన్ పొందే అర్హత కలిగిన లబ్ధిదారులు మాత్రమే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇతర సమయాలలో ప్రభుత్వ సర్వజన ఆసుపత్రికి వస్తే వారికి అవకాశం ఉండదని తెలిపారు. ఎన్టీఆర్ పెన్షన్ భరోసా కు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన వ్యాధులకు సంబంధించి వారు మాత్రమే హాజరుకావాలని తెలిపారు.

# పంట సాగులో చీడపీడల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి



అనంతపురము రూరల్ మేజర్ న్యూస్ : అనంతపురము రూరల్ మండలం కక్కల పల్లి, కాటిగాని కాలువ గ్రామాలల్లో రైతు సేవా కేంద్రాలల్లో పరిధిలో మండల వ్యవసాయాధికారి జె.శశికళ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని బుధ్ వారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు సాగు చేసిన వేరుశెనగ, కంది పం ట సాగులో చీడపీడల నివారణకు తీసుకో వాల్సిన సస్యరక్షణ చర్యల గురించి వ్యవసాయాధికారిణి శశికళ రైతులకు వివరించారు. పంటల సాగులో రైతుల సందేహాలను ఆమె నివృత్తి చేశారు. అనంతరం మట్టి నమూనా పరీక్షల ఫలితాలను వాటి కార్డులను రైతులకు అందచేశారు. ఈ-పంట నమోదులో రైతుల వివరాలు తప్పుగా నమోదయింటే, తమ పరిధిలోని రైతు సేవకేంద్రాలలో అర్జీలు ఇచ్చి సరిచేసుకోవాలని వ్యవసాయాధికారి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అలేఖ్య ,పట్టు పరిశ్రమశాఖ సహాయకులు కిషోర్ కుమార్, రైతు సేవ కేంద్రం సహాయకులు దేవేంద్రరెడ్డి , గ్రామ రైతులు పాల్గొన్నారు.





## జిల్లా పోలీస్ హెడ్‌క్వార్టర్స్‌లో ఘనంగా గ్యార్మీ వేడుకలు..

### – రాజ్యాంగ స్ఫూర్తితో అన్ని మతాల పర్వదినాలకు ప్రాధాన్యత – జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని మహబూబ్ సుబహాని దర్గాలో బుధవారం ఘనంగా గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ పి.జగదీష్ దర్గాలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మాట్లాడారు. హిందూ, ముస్లిం, క్రిస్టియన్లకు సంబంధించి న ప్రార్థనా మందిరాలు ఇక్కడ ఉండటం ముదావహమన్నారు. ఆయా మతాలకు సంబంధించిన ముఖ్యమైన పర్వదినాలు జిల్లా పోలీసుశాఖ ఘనంగా నిర్వహిస్తుండటం ఆనవాయితీగా వస్తోందన్నారు. ఇక్కడ అన్ని మతాల వారు ఒక్కటేననే భావనతో ఉంటున్నారన్నారు. అందరూ కలిసి మెలసి హోదాలు మరచి నిమగ్నం కావడం, భోజనం చేయడం శుభ పరిణామమన్నారు. పోలీసు కుటుంబాలే కాకుండా నగర ప్రజలు కూడా సహృదయంతో భోజనాలు కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందన్నారు. పోలీసులకు ప్రజలు మరింత సహకారం అందించాలని కోరారు. ఈకార్యక్రమంలో అదనపు ఎస్పీ అడ్మిన్ డి.వి.రమణమూర్తి, ఏ.ఆర్ అదనపు ఎస్పీ మునిరాజ, డీఎస్పీలు వి.శ్రీనివాసరావు, రవికుమార్, మహబూబ్ బాషా, సి.ఐ లు క్రాంతికుమార్, శ్రీకాంత్, శాంతిలాల్, రామకృష్ణారెడ్డి, ప్రతాప్ రెడ్డి, ఇస్మాయిల్, దేవానంద్, ఆర్ ఐ లు రెడ్డెప్పరెడ్డి, రాముడు, ఎస్సైలు, ఆర్ ఎస్ఐలు, లీగల్ అడ్వయిజర్ విష్ణువర్ధన్ రెడ్డి, ఎస్పీ సి.సి ఆంజనేయ ప్రసాద్, జిల్లా పోలీసు అధికారుల సంఘం అడహాక్ కమిటీ సభ్యులు సాకే త్రిలోకనాథ్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆర్ ఎస్ ఐ జాఫర్, గాండ్ల హరినాథ్, లక్ష్మినారాయణ, సరోజ, దర్గా కమిటీ సభ్యులు మసూద్ వలీ, షేక్షావలి, నాగరాజు, ఖాదర్ వలీ, అల్లాబకాష్, దౌలా, తదితరులు పాల్గొన్నారు.

## మల్లికేతిపల్లిలో అభివృద్ధి పనులకు భూమిపూజ..

డి. హీరేహాళ్ మేజర్ న్యూస్ : మండలంలోని మళ్ళికేతి గ్రామంలో ఎన్ఆర్జిఎస్ నిధులతో గ్రామంలో సుమారుగా అభివృద్ధి పనులకు



సిసి రోడ్లకు రూపాయలు తొమ్మిది లక్షలతో నిధులు మంజూరయ్యాయి.ఈ నేపథ్యంలో బుధవారం గ్రామంలోనే తెదేపా నాయకుడు మర్రి స్వామి ఇంటి నుంచి అంగడి కృష్ణా వరకు సిసి రోడ్డు పనులకు భూమి పూజ అధికారులు చేశారు. ఎంపీడీవో దాస నాయక్, ఏఈ సుధాకర్, తెదేపా నాయకులు మర్రి స్వామి, శ్రీకాంత్ రెడ్డి,కలసి సర్పంచ్ మల్లికార్జున, ఉపాధి హామీ సిబ్బంది, రామకృష్ణ, సచివాలయ ఇంజనీర్ సునీత తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో పశువుల నిర్మాణ భవనానికి కూడా పునాది వేశారు.

## ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం..

### – వాల్మీకి నాయకులు తలారి మంజునాథ్, తలారి చలపతి

**నల్లచెరువు, మేజర్ న్యూస్ :** మహర్షివాల్మీకి జయం తిని రాష్ట్రపండుగగా ప్రకటిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం అభినందనీయమని వాల్మీకి నాయకులు తలారి మంజునాథ్, తలారి చలపతి హర్షం వ్యక్తం చేశారు. నేడు గురు వారం నిర్వహించే వాల్మీకి జయంతిని రాష్ట్ర పండుగ ప్రకటించడంతో వాల్మీకి జయంతిని జిల్లాస్థాయిలో ప్రభుత్వం నిర్వహిస్తుంది. వాల్మీకి మహర్షి జయంతి వేడుకలకు రాష్ట్ర ప్రభుత్వం ముందుగా ఉండి నిర్వహించడం పట్ల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుకు వాల్మీకులు రుణపడి ఉంటారన్నారు. కార్యక్రమంలో వాల్మీకిలు పాల్గొనాలని పిలుపునిచ్చారు.



## ఆవు దూడ కబేళాలకు తరలింపును అడ్డుకున్న బీజేవైఎం నాయకులు



**ముదిగుబ్బ, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని కొండగట్టుపల్లి గ్రామం నుండి కదిరి పట్టణంలో కబేలాలకు ఆవు దూడను అక్రమంగా తరలిస్తుండగా బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కుల్లాయప్ప అడ్డుకున్నారు. ఆవు, దూడను తిరిగి యజమానికి అందజేశారు. కదిరికి చెందిన వ్యక్తి కొండగట్టుపల్లెలో రైతు నుండి ఆవు దూడను కొనుగోలు చేసి కదిరి లోని కభైలాలకు తరలిస్తుండగా స్వగ్రామానికి వెళుతున్న కుల్లాయప్ప చెంచుగారిపల్లి వద్ద దీనిని గమనించి వ్యక్తిని అడ్డుకోవడం జరిగింది. హిందువులకు పవిత్రమైన గోమాతను, ఆవు దూడలను కభీలకు తరలించడం దారుణ మని ఇటువంటి చర్యలకు పాల్పడిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించడం తో ఆ వ్యక్తి ఆవు దూడను కుల్లాయప్పకు అందజేశారు. తదనంతరం ఆవు ,దూడను సంబంధిత రైతుకు అందజేసి స్వలాభం కోసం, తాత్కాలిక అవసరాల కోసం గోమాతను, ఆవు దూడలను కభేలాకు విక్రయించడం దారుణమని రైతుకు తెలిపారు. కబేలాలకు అక్రమంగా తరలిస్తున్న ఆవు దూడను కాపాడిన కుల్లాయప్పను పలువురు అభినందించారు.

## తడిసిన విద్యుత్ స్తంభాలను తాకవద్దు..

### – ప్రజలకు విద్యుత్ ఏఈ రామ సుబ్బారెడ్డి సూచన

ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్: ప్రస్తుతం తుఫాను కారణంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, మండలంలోని ప్రజలు రైతులు అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుతం విద్యుత్ స్తంభాలను రైతులు ప్రజలు తాగవద్దని విద్యుత్ ఏ ఈ రామ సుబ్బారెడ్డి సూచించారు. ఆయన మాట్లాడుతూ ప్రజలెవరు తడిసిన విద్యుత్ స్తంభాలను ముట్టుకోవద్దని, రైతులు తడిచిన చేతులతో విద్యుత్ స్టార్టర్లను మోటార్ల కానీ తాకవద్దన్నారు. విద్యుత్ లైన్ కు తగులుకున్న చెట్లను సైతం ముట్టుకోరాదని తెలియజేశారు. ఇంట్లోని స్విచ్ బోర్డులు సైతం తెలిసిన చేతులతో తాకవద్దన్నారు. ఉతికిన బట్టలను ఇనుప తీగలపై వేయరాదని, చిన్నపిల్లలను కరెంటు స్తంభాల వద్దకు వెళ్లకుండా జాగ్రత్తగా చూసుకోవాలి తెలియజేశారు. ఉరుములతో పోసిన వర్షం పడేటప్పుడు డిష్ కనెక్షన్ తొలగించాలని తెలిపారు, కరెంటు స్తంభం కింద నిలబడి సెల్ ఫోన్ లో మాట్లాడకూడదని వివరించారు. ఏమైనా విద్యుత్ సమస్య వస్తే వెంటనే విద్యుత్ సబ్‌స్టేషన్ లైన్మెన్ ఇతర అధికారులకు కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు ఏఈ సూచించారు.

## కొనసాగుతున్న పల్లె పండుగలు



పామిడి, మేజర్ న్యూస్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమాలు మండలం లో కొనసాగుతున్నాయి. బుధవారం దేవరపల్లి గ్రామంలో పల్లె పండుగ కార్యక్రమ 0 చేపట్టారు. ఈ సందర్భంగా రూ.20లక్షల విలువ గల రోడ్డు నిర్మాణంకు ఎం పీడీఓ తేజోత్స్న భూమిపూజ చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర కృష్ణకుమార్, సర్పంచు సూర్యనారాయణ, పంచాయతీ కార్యదర్శి మునీంద్ర పాల్గొన్నారు.

## రైతులను నిండా ముంచిన వర్షం..

### – చేతికొచ్చిన పంట తడవడంపై రైతు ఆవేదన



ముదిగుబ్బ, మేజర్ న్యూస్:ఆరుగాలం శ్రమించి లక్షలాది రూపాయలు వేంచేసి సాగుచేసిన వేరుశనగ పంట చేతికందే సమయంలో తుఫాను కారణంగా భారీ వర్షం కురుస్తున్న దంతో చేతికందకుండా పోయిందని మండలం లోని ఈదులపల్లికి చెందిన రైతు తీర్థానంద రెడ్డి వాపోయారు. రైతు రెండు ఎకరాలలో లక్షలాది రూపాయలు వ్యయం చేసి డ్రిప్పుద్వారా నీరు అందిస్తూ పంటసాగు చేశానని, చేతి కందిన సమయంలో తుఫాను తాకిడికి కురిసిన వాన వలన పంట పూర్తిగా దెబ్బతిందని ఆయన తెలిపారు. ఈ విష యాన్ని రెవెన్యూ అధికారుల దృష్టికి తేవడం జరిగిందన్నారు. ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంట దెబ్బతినడంతో అప్పులు చేసి డ్రిప్ ద్వారా వేరుసెనగ పంట సాగు చేశానని తద్వారా లక్షలాది రూపాయలు కోల్పోయానని తనను ప్రభుత్వం ఆదుకోవాలని ఆ రైతు వేడుకున్నారు.

## అమరాపురంలో రాధికా మద్యం షాపు ప్రారంభం

మడకశిర మేజర్ న్యూస్ : అమరాపురం బస్ స్టాండ్ ఆవరణం లో ప్రభుత్వం మంజూరు చేసిన వైన్ షాపును బుధవారం మద్యం షాపు యజమానులు పంకజ ప్రసాద్, సచిన్ ప్రసాద్ లతో పాటు టిడిపి నాయకుల చేతుల మీదుగా రాధిక వైన్స్ నూతనంగా ప్రారంభించారు.



ఎన్డిఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్తగా మద్యం షాపులు నిర్వహణకు ప్రభుత్వం లాటరీ పద్ధతి ద్వారా అమరాపురం మండలం నందు కొత్తగా రెండు మద్యం షాపులు నిర్వహణకు ప్రభుత్వం అనుమతించడం జరిగినది.షాపు నంబర్ ఎస్ఎస్ 83,84 కొత్త మద్యం షాపులను పురోహితులు అస్వత్త నారాయణ శాస్త్రి, ప్రత్యేక పూజలు నిర్వహించి నూతన మద్యం షాపును ప్రారంభించారు.ఈ ప్రారంభోత్సవానికి విచ్చేసిన టిడిపి నాయకులకు , ప్రజలకు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ జడ్పీటీసీ కె. నరసింహమూర్తి, బిసి సెల్ నాయకుడు మారుతి ప్రసాద్,మండల కన్వీనర్ గణేష్,మాజీ ఎంపిపి కృష్ణమూర్తి,బ్రాందీ షాపుల యజమానులు పంకజ ప్రసాద్, సచిన్ ప్రసాద్, హిందూపురం, పార్లమెంట్ మైనార్టీ అధికార ప్రతినిధి దాదా పీర్, నియోజకవర్గం.ఎస్సీ సెల్ అధ్యక్షులు, జయకుమార్, క్లస్టర్ ఇంచార్జ్ లు మదన కుంట రఘు,యాదవ్, హేమావతి కృష్ణమూర్తి, మాజీ సర్పంచ్ కుమార్ స్వామి, డీలర్లు, హనుమంతు, తిప్పే స్వామి, టిడిపి,నాయకులు, తదితరులు,పాల్గొన్నారు.

# ఇసుక రీచ్ వద్దంటూ జాయింట్ కలెక్టర్ వద్ద చిలమకూరు గ్రామస్థుల ఆవేదన

## – తమతో చర్చించకుండా అనుమతులు ఎలా ఇచ్చారో తెలపండంటూ ఆవేదన



**యల్లనూరు(శింగనమల),మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా శింగనమల నియోజక వర్గంలోని యల్లనూరు మండలం చిలమకూరు గ్రామం వద్ద ఇసుక రీచ్ ఎర్పాట్ల చర్యలు వెంటనే రద్దు చేసుకోవాలని గ్రామస్థులు అధికారుల వద్ద ఆవేదన వ్యక్తం చేశారు. తమ గ్రామ సమీపంలో ఇసుక తవ్వకాలు చేపట్టవద్దంటూ చిలమకూరు గ్రామానికి చెందిన ప్రజలు బుధవారం జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మకు విన్నవించారు. 4.23ఎకరాలలో 63450 మీటర్ల ఇసుక తవ్వకాలను చేపట్టేందుకు అధికారులు రీచ్ మంజూరైన ప్రాంతానికి రాగా గ్రామస్తులు ఇసుక తవ్వకాలు వద్దంటూ అడ్డుకున్నారు. దీంతో జాయింట్ కలెక్టర్ గ్రామానికి చేరుకొని వారి సమస్యను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులంతా ఈ ప్రాంతంలో ఇసుకరీచ్ వద్దని మరోచోట ఏర్పాటు చేసుకోవాలంటూ ఆయనకు విన్నవించారు.జేసి స్పందిస్తూ ఇది ప్రభుత్వం నిర్దేశించిన రీచ్ అని అడ్డుకోవడం భావ్యం కాదని ప్రజలకు తెలిపే ప్రయత్నం చేశారు. అయితే ఎవరి అనుమతితో ఈ ప్రాంతంలో ఇసుక తవ్వకాలు చేస్తున్నారంటూ గ్రామస్తులు జెసిని ప్రశ్నించారు. 2021లో చిత్రావతి నదికి భారీ మొత్తంలో వరద వచ్చినప్పుడు తమ గ్రామంలోకి నీరు చేరాయని, అందరం భయ భ్రాంతులకు గురై కొండ గుట్టలకు వెల్లమన్నారు. ఆ సమయంలో నష్టపోయిన పంటలకు గాని, నీరు చేరిన ఇళ్ళకు గాని పరిహారం ఇచ్చేందుకు ఏ అధికారి, ఏ ప్రభుత్వము తమను పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. భవిష్యత్తులో మరో మారు వరదలు వస్తే తమ పరిస్థితి ఏంటంటూ ఆయనకు విన్నవించారు. మీరు ఇసుక తవ్వకాలను చేపట్టాలని నిర్ణయించుకుంటే తమ గ్రామానికి పూర్తిస్థాయిలో నష్టపరిహారాన్ని చెల్లించి తవ్వకాలు జరుపుకోవాలని ఆయనకు ముకుమ్మడిగా గ్రామస్తులు తెలియజేశారు. నేషనల్ గ్రినరి ట్రిబునల్ యాక్ట్ ప్రకారం ఇసుక తవ్వకాలు జరిపే ముందు ఆ ప్రాంతంలో గ్రామసభలను పెట్టి పర్యావరణానికి జరిగే నష్టాన్ని, ప్రజలకు జరిగే నష్టాన్ని గుర్తించాల్సిన బాధ్యత అధికారులకు లేదా అని ప్రశ్నించారు. అటువంటి ప్రక్రియ ఎందుకు చేపట్టలేదు అంటూ మండల అధికారులపై రెండు గ్రామాల ప్రజలు అసహనం వ్యక్తం చేశారు. ప్రజల నుండి సమస్యలను విన్న జేసి ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెల్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని రైతులకు, గ్రామ ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ, మైన్స్ అధికారులు, ఇంచార్జ తహాశీల్దార్ శేషారెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# తాడిపత్రి అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాల్సిందే..

## –మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్

తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి అభివృద్ధి కోసం ప్రతి ఒక్కరు సహకరించాల్సింది అంటూ మున్సిపల్ చైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అన్నారు. మునిసిపల్ కార్యాలయంలో బుధవారం ఆర్ఎంపీ డాక్టర్లు, వాటర్ ప్లాంట్ యజమానుల తో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆర్ఎంపీ డాక్టర్లు ప్రజల అనారోగ్యాలు దృష్టిలో ఉంచుకొని నిబంధనల మేరకే వైద్యం సహకరించాలన్నారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ఎవరేగాని వైద్యం చేయడానికి సహకరిస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి అభివృద్ధిని దృష్టిలో ఉంచుకొని సహకరించాలన్నారు. అనంతరం వాటర్ ప్లాంట్ యజమానులతో మాట్లాడుతూ వాటర్ ప్లాంట్ నుండి ప్రజలకు సరఫరా చేస్తున్న నీరు ఫిల్టర్ 100% ఉండాలన్నారు. ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని వాటర్ ప్లాంట్ యజమానులు ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని అన్నారు.నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవు అన్నారు. అన్నిటికీ సర్దుబాటు కోసం రెండు నెలల గడువు ఇస్తున్నట్లు ఆయన తెలిపారు.

# అనంతేశ్వరి అనంతేశ్వర స్వామి కళ్యాణోత్సవం



అనంతపురం విద్య మేజర్ న్యూస్ : అనంతపురం శ్రీ శివ బాలయోగి ఆశ్రమం లో బుధవారం అట్టహాసంగా అనంతేశ్వరి అనంతేశ్వర స్వామి కళ్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. హర్ష స్వామి ఆధ్వర్యంలో కళ్యాణ ఘట్టములతో కాశీ యాత్ర తలంబ్రాలు తదితర అన్ని కార్యక్రమాలతో స్వామి వారి వివాహాన్ని జరిపించారు. కార్యక్రమంలో పూజా దాతలతో పాటు ఆలయ కమిటీ అధ్యక్షులు జూటూరు అరవింద్, ఉపాధ్యక్షులు రత్నగిరి దేవరాజ్, కార్యదర్శి మల్లికార్జున, సురేష్ ప్రసాద్ లక్ష్మీనారాయణ మహేష్ సుబ్బారావు చంద్ర విశ్వనాథ్ సత్యనారాయణ చెన్నకేశవులు భాను తదితర కార్యవర్గ సభ్యులందరూ పాల్గొన్నారు.